www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 337 ISSUE : 337 | సోమవారం, 4 మే, 2026 MONDAY, MAY 4, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|



## మాతృమూర్తి ఆశీస్సులు తీసుకున్న డీజీపీ

• అమ్మ ప్రగాఢ వాంఛ నెరవేరింది: సీవీ ఆనంద్

2 లో..

# నేడు కేబినెట్ భేటీ

• ప్రధానంగా బకాయిలపైనే చర్చ? • ఆర్టీసీ విలీనం.. ఉద్యోగులకు 6వేల కోట్ల చెల్లింపుపైనా చర్చించనున్న కేబినెట్




హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 3:

నేడు సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరగనుంది. ప్రధానంగా బకాయిల అంశంపై చర్చించనున్నట్లు సమాచారం. ఏయే సంస్థలు ఎంత మేర బకాయిలు ఉన్నాయి, చెల్లింపులకు ఉన్న అవకాశాలేంటన్న దానిపై చర్చించనునట్లు తెలుసస్తోంది. అలాగే, దీంతోపాటు పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. రాష్ట్రంలో హైదరాబాద్ మినహా మిగిలిన తొమ్మిది ఉమ్మడి జిల్లాల పరిధిలో జిల్లాకు రెండు చొప్పున సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. అంతర్జాతీయంగా నెలకొంటున్న యుద్ధ వాతావరణం, రోజురోజుకూ పెరుగుతున్న గ్యాస్ ధరల నేపథ్యంలో సర్కారు ఈ దిశగా ఆలోచిస్తోంది. ప్రతి జిల్లాలోని ఒక నియోజకవర్గంలో ఒక గ్రామాన్ని ఫైలట్‌గా ఎంపిక చేసి, పూర్తి సోలార్ పవర్‌ను సరఫరా చేయాలని భావిస్తోంది. అంతేకాకుండా ఆ గ్రామాల్లో గ్యాస్ స్టవ్‌లు వాడకుండా పూర్తి సోలార్ స్టవ్‌లను అందించేందుకు ఉన్న అవకాశాలనూ పరిశీలిస్తోంది. ఈ విషయంపైనా మంత్రివర్గంలో చర్చించి ఒక నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిసింది. ఇక రాష్ట్ర ఖజానాకు వనరుల సమీకరణపై దృష్టి సారించిన ప్రభుత్వం.. అందుకు ఉన్న అవకాశాలను గుర్తిస్తోంది. ఆర్టీసీ కార్మికులతో చర్చల సందర్భంగా ఆ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలనే డిమాండ్ పట్ల ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసింది. ఆ కారణంగానే కార్మికులు సమ్మెను విరమించినట్టు ప్రకటించారు. ఈ క్రమంలోనే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంపై క్యాబినెట్‌లో చర్చించనున్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 5న ఆందోళన చేపడతామని ఉద్యోగ సంఘాల జేఏసీ ఇచ్చిన ప్రకటన నేపథ్యంలో ప్రభుత్వం వారితోనూ సమావేశమై చర్చలు జరిపింది. వారి సమస్యల్లో కీలకమైన ఆర్థిక అంశాలను పరిష్కరిస్తామని చెప్పింది. ఇందులో భాగంగా రానున్న వంద రోజుల్లో రూ.6వేల కోట్లను చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ఈ దృష్ట్యా అందుకు ఉన్న అవకాశాలపైనా చర్చించి, చెల్లింపులపై ప్రకటన చేయనున్నట్లు సమాచారం. పీఆర్సీ, డీఏల వ్యవహారంపైనా నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలిసింది. తుమ్మిడిహెట్టి వద్ద 150 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించి, ఎల్లంపల్లికి నీటిని తరలించే మార్గాలపై క్యాబినెట్‌లో లోతుగా చర్చించనున్నారు. దీంతోపాటు కొత్త రేషన్‌కార్డులు, ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుపైనా చర్చించనున్నారు. ఉద్యమకారుల సంక్షేమ సంఘం విధివిధానాల ఖరారుపై చర్చించనున్నారు. హైస్పీడ్ రైల్ కారిడార్ కోసం శంషాబాద్‌లోని బహదూర్‌గూడ సమీపంలో ఇప్పటికే 500 ఎకరాల స్థలం అందుబాటులో ఉండగా, మరో 150 ఎకరాలను మిగతా 2లో..



## పక్కాగా రెక్కీ చేసి..
# దర్జాగా దోపిడీ

• కరీంనగర్ నడిబొడ్డున పట్టపగలే షాపులోకి తుపాకులతో చొరబడ్డ దుండగులు • సిబ్బందిని బెదిరించి కిలో బంగారు నగల దోపిడీ • తిరగబడ్డ మేనేజర్, సిబ్బందిపై కాల్పులు.. ముగ్గురికి గాయాలు.. • ద్విచక్ర వాహనాలపై పరారైన దోపిడీదారులు • కేంద్రమంత్రి బండి సంజయ్ ఆఫీస్‌కు కూతవేటు దూరంలోనే ఘటన • అంతర్రాష్ట్ర ముఠా పనేనని పోలీసుల అనుమానం • నిందితుల ఫొటోలు విడుదల సమాచారమిస్తే రూ.లక్ష బహుమతి ప్రకటించిన పోలీసులు





కరీంనగర్, (వార్త వేదిక సూర్య)-మే 3:

పట్టపగలు.. నగల దుకాణం తెరిచీతెరవగానే.. అందులోకి చొరబడిన ఐదుగురు దుండగులు తుపాకులతో సిబ్బందిని బెదిరించి, నిర్బంధించి దాదాపు ఒక కిలో ఆభరణాలను దోచుకుపోయారు! తిరగబడిన షాపు మేనేజర్, సిబ్బందిపై కాల్పులు జరపగా.. ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. కరీంనగర్ నడిబొడ్డున.. జిల్లా కోర్టుకు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్యాలయానికి సమీపంలో.. ఆదివారం ఉదయం జరిగిన ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కరీంనగర్ జ్యోతినగర్ ప్రాంతంలోని పీఎంజే జ్యువెలరీ షాపును ఆదివారం తెరవగానే.. 11.01 గంటల సమయంలో ఒక వ్యక్తి దుకాణంలోకి ప్రవేశించాడు. తనకు బంగారం చైన్ కావాలని, మోడల్స్ చూపించాలని సిబ్బందిని కోరాడు. అప్పుడే లాకర్ నుంచి ఆభరణాలు తీసుకువచ్చి సర్దుతున్న షోరూం సిబ్బంది అతడితో మాట్లాడుతుండగానే మరో నలుగురు లోపలికి చొరబడ్డారు. ఐదుగురూ కలిసి.. వారివద్ద ఉన్న తుపాకులు చూపించి సెక్యూరిటీగార్డును, సిబ్బందిని.. మొత్తం ఎనిమిది మందినీ బెదిరించి చేతులు పైకెత్తించి, మోకాళ్ల మీద కూర్చోబెట్టారు. చేతికందిన ఆభరణాలను రెండు బ్యాగుల్లో సర్దుకున్నారు. ఆ సమయంలో.. దుకాణం మార్కెటింగ్ మేనేజర్ ముస్తాక్‌అలీ వారికి ఎదురు తిరిగి, ఒకరి తుపాకీని పట్టుకునే ప్రయత్నం చేశారు. దీంతో ధైర్యం తెచ్చుకున్న మిగతా సిబ్బంది కూడా దుండగులను ఎదిరించే ప్రయత్నం చేశారు. దీంతో వారు ఒక్కసారిగా సిబ్బందిపై కాల్పులకు తెగబడి నాలుగు రౌండ్ల కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో.. మేనేజర్ ముస్తాక్ అలీకి, షాపులో పనిచేస్తున్న రాజేశ్, కమలహాసన్, బూర్ల మధుకర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ హడావుడిలో దుండగులు ఆభరణాలున్న బ్యాగుల్లో

# నీట్ యూజీ ప్రశాంతం!

• ఈసారి ప్రశ్నాపత్రం మధ్యస్థంగా ఉందని అభిప్రాయం • బయాలజీలో సులువుగా.. అత్యధిక మార్కులు వచ్చే అవకాశం.. • రసాయన శాస్త్రంలో ఐదారు ప్రశ్నలే కఠినం.. మధ్యస్తంగా భౌతిక శాస్త్రం ప్రశ్నలు • తెలంగాణ నుంచి మొత్తం 73,024 మందికి గానూ 71,304మంది హాజరు • 1,720 మంది గైర్హాజరు • 'నిమిషం' నిబంధనతో పలువురు విద్యార్థులు పరీక్ష రాయలేకపోయారు • నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వర్గాలు వెల్లడి



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 3:

దేశంలోని వైద్యకళాశాల్లో ఎంబీబీఎస్, డెంటిస్ట్రీ తదితర కోర్సుల్లో చేరేందుకు ఉద్దేశించిన ప్రవేశ పరీక్ష నీట్ యూజీ-2026 రాష్ట్రంలో ప్రశాంతంగా ముగిసింది. ప్రశ్న పత్రం మోడరేట్‌గా ఉందనే అభిప్రాయం వ్యక్తమైంది. సాపేక్షంగా బయాలజీ సులువుగా ఉంది. చాలావరకు ప్రశ్నలు ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల నుంచి అడిగారు. ఎక్కువ ప్రశ్నలు స్టేట్‌మెంట్ ఆధారంగా ఇవ్వడంతో బయాలజీలో సమాధానాలు గుర్తించేందుకు గంటసేపు పట్టింది. రసాయన శాస్త్రంలో అడిగిన ప్రశ్నల నిడివి ఎక్కువ కాగా వాటి స్థాయి ప్రామాణికంగా ఉంది. ఆర్గానిక్, ఇనార్గానిక్, ఫిజికల్ కెమిస్ట్రీల మధ్య సమతుల్యత పాటించారు. ఫిజిక్స్ మోడరేట్ నుంచి కష్టంగా ఉంది. స్టేట్‌మెంట్‌లు, డయాగ్రమ్‌ల ఆధారంగా ప్రశ్నలు మిగతా 2లో..



## ఉద్యోగ సమస్యల పరిష్కారానికి సర్కార్ పచ్చజెండా

• సీఎం రేవంత్‌రెడ్డికి టీజీఈజేఏసీ కృతజ్ఞతలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 3:

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల చిరకాల డిమాండ్లను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకోవడం పట్ల తెలంగాణ మిగతా 2లో..

## 'ఆధార్'పై కీలక ప్రకటన

• ఆధార్ కార్డ్ ఫార్మాట్ మార్చే యోచన లేదు • క్యూఆర్ కోడ్ వార్తలపై కేంద్రం వివరణ



న్యూఢిల్లీ, మే 3: ప్రస్తుతమున్న 'ఆధార్ కార్డ్' ఫార్మాట్‌ను మార్చుతున్నట్టు వస్తున్న ఊహాగానాల్ని కేంద్రం కొట్టివేసింది. అలాంటి ప్రతిపాదనేదీ తమ ముందు లేదని, ఫొటోగ్రాఫ్, క్యూఆర్ కోడ్‌తో ఆధార్ కార్డును తీసుకొచ్చే ఆలోచనేదీ లేదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. 'ఈ ఏడాది చివరి నాటికి ఆధార్ కార్డ్ డిజైన్‌ను కేంద్రం మార్చబోతున్నదని సోషల్‌మీడియాలో ప్రచారం, మీడియా సంస్థల నివేదికలు ప్రజల్ని అనవసరంగా గందరగోళపరుస్తున్నాయి. ఇవన్నీ తప్పుడు వార్తలు' అని కేంద్రం తెలిపింది. ఆధార్ కార్డ్‌పై ఆధార్ నంబర్, పేరు, అడ్రస్ సహా ఇతర వ్యక్తిగత వివరాల స్థానంలో క్యూఆర్ కోడ్‌ను తీసుకొస్తున్నట్టు వస్తున్న వార్తల్ని కేంద్రం ఖండించింది. ఆధార్‌కు సంబంధించి సోషల్‌మీడియాలో వచ్చే పోస్ట్‌లపై ప్రజలు ఆధారపడవద్దని కోరింది.

# నేటి నుంచి రైతు వారోత్సవాలు

• వికారాబాద్ జిల్లా తాండూరు నుంచి శ్రీకారం • సేంద్రియ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు టీజీ ఆర్గానిక్ యాప్ దోహదం • వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి • వారోత్సవాలను విజయవంతం చేయండి • రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 3:

ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం నుంచి ఈనెల 9వ తేదీ వరకు రాష్ట్రంలో రైతు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వికారాబాద్ జిల్లా తాండూరులో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 'టీజీ ఆర్గానిక్' యాప్‌ను ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు. సేంద్రియ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు టీజీ ఆర్గానిక్ యాప్ దోహదపడుతుందని పేర్కొన్నారు. వ్యవసాయశాఖతోపాటు అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్లు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. మొదటి రోజు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మట్టి ఆరోగ్యం, సమతుల ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయం, రెండో రోజు ఉద్యానశాఖ ఆధ్వర్యంలో పంటల విభిన్నీకరణ, మైక్రో ఇరిగేషన్, మూడో రోజు సహకార, మార్కెటింగ్ శాఖల ద్వారా మార్కెట్ లింకేజిలు, రుణసదుపాయం, నాలుగో రోజు యాంత్రీకరణ, డ్రోన్ల వినియోగం, సౌరశక్తి పరిష్కారాలపై ప్రదర్శనలు, ఐదో రోజు.. పశుఆరోగ్యం, చేపల ఉత్పత్తి పెంపు, చివరి రోజు సాగునీటిశాఖ వర్షాకాలానికి ముందస్తు చర్యలు, నీటి వనరుల నిర్వహణపై మార్గనిర్దేశనం చేస్తుందని తెలిపారు.



## రైతుల ఖాతాల్లోకి 1,129 కోట్లు

• రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ప్రకటన

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 3:

ఈ యాసంగి సీజన్‌లో ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో రూ.1,129 కోట్లు జమ చేసినట్లు రాష్ట్ర పౌరసర ఫరాలశాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 8, 575 మిగతా 2లో..

## అబద్ధాలకు కేరాఫ్
# కేటీఆర్, హరీశ్

• ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర విమర్శలు



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 3:

బీఆర్ఎస్ నేతలు ఉనికిని కాపాడుకునేందుకు పస లేని విమర్శలు చేస్తున్నారని, అబద్ధాలకు కేరాఫ్ అడ్రసగా కేటీఆర్, హరీశ్‌రావులే నిలుస్తారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దుయ్యబట్టారు. ఆదివారం సీఎల్పీ మీడియా సెంటర్‌లో ఆయన మాట్లాడుతూ.. ఉద్యమ సమయంలో ఇంటికో ఉద్యోగం ఇస్తామని ప్రకటించి.. అధికారంలోకి వచ్చాక నోటిఫికేషన్లు ఇవ్వలేదని, ఇచ్చిన నోటిఫికేషన్లకు పరీక్షలు నిర్వహించలేదని, పరీక్షలు పెట్టిన వాటి పేపర్లు లీక్ చేశారన్నారు. అధికారం పోయిన తర్వాత బీఆర్ఎస్ నేతలు నిరుద్యోగులపై కపట ప్రేమ చూపిస్తున్నారని మిగతా 2లో..

సంపుటి: 1 సంచిక: 337 వార్త వేదిక సూర్య సోమవారం, 4 మే, 2026

# నేడు కేబినెట్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై క్యాబినెట్‌లో చర్చించనున్నారు. ఐఐటీ-బాసర (ఆర్‌జీయూకేటీ)కు యూనివర్సిటీ హోదా కల్పించే అంశంపైనా క్యాబినెట్ భేటీలో చర్చించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్పొరేషన్లకు కొత్త చైర్మన్‌లను నియమించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం ఉన్న చైర్మన్‌ల పదవీకాలం పూర్తికానున్న నేపథ్యంలో కొత్త వారిని నియమించనున్నారు. ఇందుకు సంబంధించిన జాబితా కూడా సిద్ధమైనట్లు, దీనిపై క్యాబినెట్‌లో చర్చించనున్నట్లు తెలిసింది.

# రైతుల ఖాతాల్లోకి 1,129 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 1.54 లక్షల మంది రైతుల నుంచి మొత్తం 12.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు ధాన్యం రవాణా చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.

# అబద్ధాలకు కేరాఫ్ కేటీఆర్, హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చాక 70 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిందన్నారు. ప్రజల ఆశీర్వాదం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకే ఉందని.. వచ్చే ఎన్నికల్లో ఓటేయటానికి ప్రజలు సిద్ధంగా లేరని చెప్పారు. రైతులను రెచ్చగొట్టి హరీశ్‌రావు రాజకీయాలు చేస్తున్నారని ప్రభు త్వ విప్ బీర్ల ఐలయ్య ధ్వజమెత్తారు. ఆరడుగులు హరీశ్‌కు మెదడు మోకాలులోకి వచ్చిందన్నారు. అధికారం కోల్పోయిన అక్కసుతో రైతులను కలుపుకొని దొంగ ధర్నాలకు దిగుతున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఇప్పటికే 8 వేల పైచిలుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని చెప్పారు.

# ఉద్యోగ సమస్యల పరిష్కారానికి సర్కార్ పచ్చజెండా

(మొదటి పేజీ తరువాయి)

ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసీ) హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు టీజీఈజేఏసీ చైర్మన్ మారంజగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ జూన్ 1లోగా కొత్త ఆరోగ్య భద్రత కార్డులు అందజేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. ప్రభుత్వం ముందు ఉంచిన 63 డిమాండ్లలో ఇప్పటికే 26 డిమాండ్లను నెరవేర్చిందని, మిగిలిన 37 డిమాండ్లపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని టీజీఈజేఏసీ నేతలు ఆశాభావం వ్యక్తంచేశారు.

# తల్లి ఆశీస్సులు అందుకున్న డీజీపీ

- అమ్మ ప్రగాఢ వాంఛ నెరవేరింది: సీవీ ఆనంద్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 3:

ఢిల్లీకి రాజైనా.. ఓ తల్లికి కొడుకే అన్న చందంగా తెలంగాణ పోలీస్ బాస్ అయిన తర్వాత డీజీపీ హోదాలో సీవీ ఆనంద్ ఆదివారం తన తల్లి యశోదాదేవి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ విషయాన్ని తన ఎక్స్ ఖాతాలో ఆయన పంచుకున్నారు. 'మా అమ్మను పరామర్శించి ఆమె ఆశీర్వాదం తీసుకున్నాను.తెలంగాణ వార్తలు నవంబర్-జనవరి మధ్యలో చాలా అనారోగ్యంతో ఉన్నారు. ఇప్పుడు పూర్తిగా మంచానికే పరిమితమైనప్పటికీ త్వరగానే కోలుకున్నారు. తన కొడుకు ఈ రాష్ట్రానికి డీజీపీ కావాలన్న ఆమె ప్రగాఢ వాంఛను నెరవేర్చానని నాకు అనిపించింది. ఆమె నన్ను ఆశీర్వదించి ఎంతో సంతోషించారు. నేను కూడా చాలా సంతోషంగా ఉన్నాను' అంటూ తల్లి యశోదాదేవి ఆశీర్వదిస్తున్న ఫొటోలను షేర్ చేశారు.

# విద్యాశాఖను విధ్వంసం చేస్తారా?

- ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దుకే చీకటి

జీవో 7: కేటీఆర్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 3:

'తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖను విధ్వంసం చేయడమే నీ లక్ష్యమా...? అందుకే ఆశాఖను ఎవరికీ ఇవ్వకుండా నీదగ్గర పెట్టుకున్నావా..?' అంటూ సీఎం రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఆదివారం సీఎంకు ఆయన బహిరంగ లేఖరాశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని రద్దు చేసేందుకే భయంకరమై కుట్ర జరుగుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జీవో 7 ఫీజుల పథకానికి పాతరేసేందుకు చేస్తున్న కుటిల ఎత్తుగడ అని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంచి ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్‌మెంట్ పథకాన్ని రాజకీయాలకతీతంగా తెలంగాణలో గత సీఎం కేసీఆర్ కొనసాగించారని పేర్కొన్నారు. మీ సొంత పార్టీ ప్రభుత్వం అమలు చేసిన ఫీజుల పథకానికి తూట్లు పొడవడానికి మీకు సిగ్గనిపించడం లేదా? అని సీఎంను ప్రశ్నించారు. ఉన్నత చదువులకు నిరుపేదలను పూర్తిగా దూరం చేసేలా రాష్ట్రంలోని 14 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు వెన్నుపోటు పొడుస్తారా? అని నిలదీశారు.





# పక్కాగా రెక్కీ చేసి.. దర్జాగా దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

ఒకదాన్ని తీసుకుని.. సరిగ్గా 11.12 గంటలకు పరుగుపరుగున బయటకు వెళ్లిపోయారు. మరో బ్యాగును నగలతో సహా దుకాణంలోనే వదిలి పారిపోయారు. దొంగలు వెళ్లిపోగానే షాపు సిబ్బంది పోలీసులకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని గాయపడ్డవారిని ఆసుపత్రికి తరలించారు. క్లూస్‌టీం మొబైల్ వ్యాన్‌ను సంఘటనా స్థలానికి రప్పించి ఆధారాలను సేకరించారు. ఈ దోపిడీకి పాల్పడినవారిని పట్టుకునేందుకు పోలీసులు 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. కరీంనగర్ చుట్టుపక్కల వివిధ మార్గాల్లో సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి.. దొంగలు రెండు ద్విచక్ర వాహనాలపై (నల్ల రంగు పల్సర్, తెల్ల రంగు అపాచీ బైక్‌లపై) విద్యానగర్ మీదుగా మల్కాపూర్ మార్గంలో పారిపోయినట్లు గుర్తించారు. కాగా.. కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలం పీఎంజే జ్యువెలరీ షాప్‌నకు చేరుకుని సిబ్బందితో మాట్లాడి వారి వాంగ్మూలాలను రికార్డు చేశారు. దోపిడీకి పాల్పడ్డ ఐదుగురి వద్దా ఐదు ఆయుధాలు ఉన్నాయని ఆయన తెలిపారు. వారిలో ఒకడు ముఖానికి మాస్కు ధరించగా..మిగతా నలుగురూ మాస్కులు ధరించలేదని చెప్పారు. అలాగే, నిందితుల్లో ఒకడు తెలుగులో మాట్లాడాడని.. మిగతావారు హిందీలో మాట్లాడారని వెల్లడించారు. నగల దుకాణం దోపిడీ సంగతి తెలియగానే కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యేలు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కాగా.. పారిపోయే క్రమంలో దొంగలు నగల దుకాణంలోని ఒక ఉద్యోగి సెల్‌ఫోన్‌ను ఎత్తుకుపోయారు. దాన్ని వారు శాతవాహన విశ్వవిద్యాలయం వద్ద పారేసినట్లు తెలిసింది. దోపిడీ దొంగలు కాల్పులు జరిపిన సమయంలో దుకాణంలో 10 మంది దాకా ఉద్యోగులున్నారు. నలుగురికి తూటాగాయాలు కావడంతో రక్తం చింది.. షోరూంలో ఫ్లోర్ నుంచి మెట్లు, బయట వరకు రక్తపుమరకలు కనిపించాయి. వారు కాల్పులు ప్రారంభించగానే.. సిబ్బందిలో ఒక మహిళ బాత్‌రూంలోకి వెళ్లి తలుపులు పెట్టుకుని అరగంటపాటు అందులోనేఉండిపోయారు. నగల దుకాణం ఎదుట కోర్టు ప్రహరీ గోడను ఆనుకుని ఉన్న కాలువ వద్ద ఖాళీ తూటాల మాగజైన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇది దుండగులదేనని పోలీసులు చెబుతున్నారు. దోపిడీకి పాల్పడుతున్న దుండగులతో తలపడిన జ్యువెలరీ షాపు మేనేజర్ ముస్తాక్‌అలీకి తల పై భాగంలో తూటా గాయం అయ్యింది. అయితే, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉంది. ఇక పెద్దపల్లి జిల్లా ధర్మారానికి చెందిన బూర్ల మధుకర్ ఆ దుకాణంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. అతనికి కడుపులో తూటా గాయం అయ్యింది. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ర్యాలపల్లికి చెందిన కమల్‌హాసన్‌కు పక్కటెముకల్లో గాయమైంది. పెద్దపల్లి జిల్లా జూలపల్లికి చెందిన రాజేష్‌కు కుడి చేతికి గాయమైంది. పీఎంజే జ్యువెలరీ షాపులో లూటీ.. అంతర్రాష్ట్ర ముఠా పనేనని పోలీసులు అనుమానిస్తున్నారు. దుండగుల్లో ఒక్కరే తెలుగులో మాట్లాడడంతో.. మిగతావారు మహారాష్ట్ర నుంచి వచ్చిఉంటారని భావిస్తున్నారు. పూర్తిస్థాయిలో రెక్కీ నిర్వహించిన అనంతరం పక్కా ప్రణాళికతో ఈ దోపిడీకి పాల్పడి ఉంటారని అనుమానిస్తున్నారు. ఇక.. దోపిడీకి పాల్పడినవారిని పోలీసులు పట్టుకుంటారనే నమ్మకం ఉందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. లూటీ గురించి తెలియగానే షాపు వద్దకు వెళ్లిన ఆయన.. సిబ్బందిని పరామర్శించారు. గాయపడ్డవారిని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలిస్తామన్నారు.

## నిందితుల ఫొటోలు విడుదల.. సమాచారం ఇస్తే రూ.లక్ష బహుమతి

జిల్లా కేంద్రంలో పీఎంజే జ్యువెల్లరీ షాప్‌లో దోపిడీకి పాల్పడ్డ నిందితుల ఫొటోలను కరీంనగర్ పోలీసులు విడుదల చేశారు. ఆదివారం ఉదయం షాప్‌ను తెరిచిన కొద్ది సేపటికే ఐదుగురు దొంగలు చొరబడి పిస్తోలుతో బెదిరించి, కాల్పులకు పాల్పడి పెద్ద ఎత్తున బంగారు నగలను దొంగిలించిన విషయం తెలిసిందే. కాగా ఘటనపై సీరియస్ దృష్టిని సారించిన పోలీసులు సీసీ ఫుటేజ్‌ల ఆధారంగా విస్తృతంగా గాలింపు చర్యలు మొదలు పెట్టారు. ఇందులో భాగంగా పీఎంజే షాప్‌లో ఉన్న సీసీ కెమెరాలో నమోదైన నిందితుల ఫొటోలను విడుదల చేశారు. నిందితుల సమాచారాన్ని తెలియజేసినవారికి రూ. లక్ష బహుమతిని అందజేస్తామని ప్రకటించారు. నిందితుల జాడ తెలిసిన వారు ఎస్‌హెచ్‌వో 87126 70762 అనే నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. నిందితుల కాల్పుల్లో గాయపడ్డ సిబ్బంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటనా స్థలాన్ని బీఆర్ఎస్ నాయకులు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తదితరులు సందర్శించారు. బాధితులను పరామర్శించారు.



# గాలివాన బీభత్సం!

- ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం
- పలు జిల్లాల్లో మార్కెట్లు, కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం, మక్కజొన్న
- నేలకొరిగిన చెట్లు, కరెంటుస్తంభాలు
- మహబూబాబాద్ జిల్లాలో పిడుగుపాటుకు ఒకరు మృతి, ఇద్దరికి అస్వస్థత

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 3:

రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు బీభత్సం సృష్టించాయి. మార్కెట్లు, కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిచింది. తీవ్రమైన గాలులతో పలుచోట్ల చెట్లు, కరెంటుస్తంభాలు నేలకొరిగాయి. ఇండ్ల పైకప్పులు ఎగిరిప డ్డాయి. నల్లగొండ జిల్లా పెద్దవూర, అనుముల, త్రిపురారం, మిర్యాలగూడ, నేరడుచర్ల మండలాల్లో భారీ వర్షం పడింది. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంతోపాటు పలు గ్రామాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. విద్యుత్తు సరఫరాకు, రాకపోకలకు అంతరాయం కలిగింది. సంద్రోన్‌పల్లి కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసి ముద్దయ్యింది. చెన్నూర్‌లో చెట్లు విరిగిపడ్డాయి. కోటపల్లి, సర్వాయిపేట, పారుపల్లి, షట్‌పల్లిలో ధాన్యం తడిసింది. రాపనపల్లిలో ఆరె సంతు అనే వ్యక్తి ఇంట్లోని తాటి చెట్టుపై పిడుగుపడింది. ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా ఆదివారం గాలివాన బీభత్సం సృష్టించింది. కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టుకున్న ధాన్యం, మక్కలు తడిసిముద్దయ్యాయి. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం సూదనపల్లిలో విషాదం చోటుచేసుకున్నది. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యంపై టార్పాలిన్లు కప్పుతుండగా నీలం వెంకన్న అనే కార్మికుడు పిడుగుపాటుతో మృతిచెందాడు. ఇద్దరు రైతులు అస్వస్థతకు గురయ్యారు. కౌసల్యాదేవిపల్లిలో రెండు మేకలు మృతి చెందాయి. శనిగపురం, ఈదులపూసపల్లి, ముడుపుగల్, అయోధ్య, మల్యాల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది. గాలికి ఆర్టీసీ బస్‌స్టాండ్ ఏరియాలోని రేకుల షెడ్డు ఎగిరిపోయింది. కేసముద్రం మారెట్ యార్డులో మకజొన్న, ధాన్యం తడిసిపోయాయి. తాళ్లపూసపల్లిలో బత్తిని సమ్మయ్యకు చెందిన మూడు కాడెడ్లు పిడుగుపాటుతో మృతిచెందాయి. డోర్నకల్, బయ్యారం, గార్ల, మరిపెడ, నర్సింహులపేట మండలాల్లోని పలు గ్రామాల్లో ధాన్యం తడిసింది. దంతాలపల్లి, చిన్నగూడూరులో పంటలకు నష్టం వాటిల్లింది. వరంగల్ జిల్లా నెక్కొండలో 80 వేల బస్తాల మక్కలు వర్షార్పణమయ్యాయి. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌తోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. హుస్నాబాద్‌మార్కెట్‌లో రైతులు ఆరబోసిన ధాన్యం, మక్కలు కొట్టుకుపోయాయి. కరీంనగర్ జిల్లాలోని పలు గ్రామాల్లో అకాల వర్షం కురిసింది. సైదాపూర్ మండలం రాయికల్‌తోపాటు పలు గ్రామాల్లో వడగండ్లకు వడ్లు రాలిపోయాయి. ఆరబోసిన వడ్లు తడిసిపోయాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు మండలాల్లో గాలివాన బీభత్సం సృష్టించింది. వర్షంతో కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లోని మక్కజొన్న, వరి ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు ఉరుకులు పరుగులు పెట్టారు. కూసుమంచి, ఖమ్మంరూరల్, తిరుమలాయపాలెం మండలాల్లో వడగండ్ల వాన పడింది. సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారిపై వేలాది క్వింటాళ్ల ధాన్యం, మక్కలు నీటి పాలయ్యాయి. మామిడితోటల్లో మామిడికాయలు నేలరాలాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో రోడ్లపై ఆరబోసిన ధాన్యం కొట్టుకుపోయింది. కరకగూడెం మండలంలో చెట్లు నేలకొరిగాయి. అనంతారం, కరకగూడెం, పద్మాపురం, గొల్లగూడెం గ్రామాల్లో ఇండ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. కరకగూడెం నుంచి బైక్‌పై మొగిలితోగుకు వెళ్తున్న కొమరం నరసింహారావుపై పద్మాపురం సమీపంలో చెట్టుకొమ్మ విరిగి మీద పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. పినపాక మండలం గోపాలరావుపేట, కిష్టాపురం, జానంపేట, తోగ్గూడెంలో విద్యుత్తు స్తంభాలు నేలకూలాయి. కారేపల్లి మండలం మాదారంలో మక్కజొన్న తడిసింది. గత 20రోజులుగా కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం, మక్కలను కొనుగోలు చేయకపోవడంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మంజిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని తెల్దారుపల్లి క్రాస్‌రోడ్డు వద్ద సూర్యాపేట- ఖమ్మం జాతీయ రహదారిపై మక్కజొన్న రైతులు ధర్నాకు దిగారు. మద్దులపల్లి కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్లు ఆలస్యంకావడంతో ఆదివారం కురిసిన వర్షానికి పంట తడవడంతో ఆగ్రహం వ్యక్తంచేశారు.



# నీట్ యూజీ ప్రశాంతం!

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయి. కాలిక్యులేషన్స్ ఎక్కువ. కాగా, రాష్ట్రంలో నీట్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. తెలంగాణ నుంచి మొత్తం 73,024 మంది రిజిస్టర్ చేసుకోగా.. 71,304మంది (97.64శాతం) పరీక్షకు హాజరయ్యారని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రవ్యాప్తంగా 1,720 మంది గైర్హాజరయ్యారు. నిమిషం ఆలస్యం నిబంధనను అమలు చేయడంతో పలువురు విద్యార్థులు పరీక్ష రాయలేకపోయారు. కన్నీరు పెట్టుకుంటూ నిరాశగా వెనుదిరిగారు. కాగా, విద్యార్థుల అంచనాలను తలకిందులు చేస్తూ ప్రశ్నపత్రం ఈసారి చాలా సులువుగా ఇచ్చారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్‌లోని ప్రశ్నలనే ఎక్కువగా ఇచ్చారని చెబుతున్నారు. గతేడాది భౌతిక శాస్త్రం ప్రశ్నలు విద్యార్థులను బెంబేలెత్తించాయి. 12-15 ప్రశ్నలకు జవాబులు ఇవ్వడమే విద్యార్థులకు కష్టమైంది. ఈసారి భౌతికశాస్త్రం విభాగంలో 25-30 ప్రశ్నలకు సగటు విద్యార్థి కూడా సరైన జవాబులిచ్చేలా ప్రశ్నపత్రం ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఓ 4-5 ప్రశ్నలు మాత్రం విద్యార్థులను గందరగోళంలోకి నెట్టేలా ఉన్నాయని చెబుతున్నారు. ఇక, రసాయన శాస్త్రంలో ఐదారు ప్రశ్నలే ట్రిక్కీగా ఇవ్వగా.. విద్యార్థులు వీటిలో తప్పులు చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. జీవశాస్త్రంలో అన్నీ తేలిగ్గానే ఇచ్చినట్లు విద్యార్థులు చెప్పారు. బయాలజీలో 360 మార్కులకుగాను ఈసారి మెజార్టీ విద్యార్థులు 350 వరకు మార్కులు సాధించే అవకాశం ఉంటుందని నిపుణులు వెల్లడించారు. మొత్తమ్మీద పేపర్ నిడివి ఎక్కువ, ట్రికీ కాలిక్యులేషన్స్ కారణంగా కటాఫ్ పది నుంచి పదిహేను మార్కులు పెరగవచ్చని హైదరాబాద్‌లోని ఎక్స్‌లెన్సియాకు చెందిన పవన్ కుమార్ వెల్లడించారు.

## నెలాఖరుకు కీ, జూన్‌లో ఫలితాలు

నీట్-2026 ఫలితాలు జూన్ రెండో వారంలో వెల్లడయ్యే అవకాశం ఉందని ఎన్టీఏ వర్గాలు పేర్కొన్నాయి. ఈ నెలఖారులోగా కీ విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 820కి పైగా ఉన్న వైద్య కళాశాలలో 1.29 లక్షల ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. 22.79 లక్షల మందికిపైగా నీట్-2026 పరీక్షకు హాజరైనట్లు తెలుస్తోంది. దీంతో ఒక్కో సీటుకు సగటున 1,718 మంది పోటీ పడుతున్నారు. ఈ ఏడాది కూడా అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువగా పరీక్షకు హాజరయ్యారు. తెలంగాణలోని 35 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 4,390 ఎంబీబీఎస్ సీట్లున్నాయి. ప్రైవేటులోనూ కలిపితే ఆ సంఖ్య 8,500 వరకు ఉంది.






## పది ఫలితాల్లో ప్రతిభను కనబర్చిన విద్యార్థులను సన్మానించిన కర్నాటి రాము

గట్టుప్పల.మే3.వార్త వేధిక సూర్య:

గట్టుప్పల మండలం లోని పది పరీక్షల ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎల్ఐసి చెర్మెన్ క్లబ్ మెంబర్ కర్నాటి రాము విద్యార్థులను ఆదివారం సన్మానించారు.కర్నాటి రాము విద్యార్థుల తో మాట్లాడుతూ మీరు పొందిన విజయం తొలి విజయమని రాబోయే ఉన్నత చదువులలో మంచి ప్రతిభను కనబర్చలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్మకన్నే ఉప సర్పంచ్ గంగనవోని మహేష్, తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ మే 3 ( వార్తా వేదిక సూర్య):-



నేరదుగొమ్ము మండలం జోడుబావి తండాకి చెందిన కేతావత్ సరిత–అశోక్ ల సోదరి స్వాతి – రాకేష్ చౌహాన్ ల వివాహ వేడుకలు దేవరకొండ పట్టణంలోని సాయి శివ గార్డెన్ లో జరిగిన వివాహ వేడుకలలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు

## ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి మంగళం పాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### -బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు బొడ్డుపల్లి కృష్ణ

దేవరకొండ మే 3 (వార్తా వేదిక సూర్య ):-



ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం పడుతుంది అని బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు గడుస్తున్న రూ. 10,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు అని ఆయన అన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు కోర్సు పూర్తయినా సర్టిఫికెట్లు లేక 14 లక్షల మంది విద్యార్థుల పడిగాపులు గస్తున్నారు అని ఆయన పేర్కొన్నారు.గతంలో మాదిరిగానే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలు చేయాలి ఆయన ప్రభుత్వాన్ని కోరారు.నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా దెబ్బతీసేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తుంది అని ఆయన అన్నారు.విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ. 10వేల కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.విద్యావ్యవస్థను సర్వనాశనం చేస్తున్న అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు.రెండున్నర ఏండ్లుగా యువత ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుంటే ఈ ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇవ్వలేదు అని ఆయన తెలిపారు.జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలని అని ఆయన డిమాండ్ చేశారు.మెగా డీఎస్సీ అంటూ ఊరించి ఊరించి దగా డీఎస్సీ అయ్యింది అని ఆయన తెలిపారు.ఖాళీగా ఉన్న ౨౼౹, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు మెగా డీఎస్సీ విడుదల చేయాలి అని ఆయన కోరారు

# ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేద్దాం: కాటేదాన్‌లో బీజేపీ కీలక సమావేశం



### - ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలి: కొల్లన్ శంకర్ రెడ్డి

### - ప్రజల్లోకి కేంద్ర ప్రభుత్వ పథకాలు.. మోదీ కార్యక్రమాన్ని ఘనవిజయం చేద్దాం: సూరెడ్డి వినయ్ రెడ్డి

మైలర్ దేవ్ పల్లి, మే 03 ( వార్త వేదిక సూర్య ) :

రాబోయే ప్రధాని నరేంద్ర మోదీ కార్యక్రమాన్ని ఘనవిజయంగా మలచడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు నడుం బిగించారు. కాటేదాన్‌లోని అయ్యప్ప ఆలయం సమీపంలో ఉన్న బీజేపీ కార్యాలయంలో ఆదివారం జరిగిన ముఖ్య సమావేశంలో రాబోయే కార్యక్రమ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. కొల్లన్ శంకర్ రెడ్డి సమావే శానికి ముఖ్య అతిథిగాహాజరైన కొల్లన్ శంకర్ రెడ్డి మాట్లాడు తూ, ప్రధాని కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమ నిర్వహణలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా అందరూ సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. నాయకత్వం ఇచ్చే సూచనలను పాటిస్తూ, బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. సూరెడ్డి వినయ్ రెడ్డి మైలార్దేవ్పల్లి డివిజన్ ప్రెసిడెంట్ సూరెడ్డి వినయ్ రెడ్డి మాట్లాడుతూ, ఈ కార్యక్రమం పార్టీకి ఎంతో కీలకం అని అభివర్ణించారు. ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పని చేస్తూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను సామాన్యులకు వివరించాలి. ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతూ పార్టీ బలాన్ని మరింత విస్తరించాలి అని ఆయన స్పష్టం చేశారు. పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం ద్వారానే రాబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయగలమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగు రవి కుమార్, ఓబీసీ స్టేట్ నాయకులు అడికే రాజు, అడికే మహేందర్, బల్ల శ్రీనివాస్ యాదవ్, రాజేష్, గూడూరి అంజి, నాగరాజ్, సాయి తేజ, పవన్, నవీన్ రెడ్డి, వల్లరి నిఖిల్, రితివిక్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయ ప్రాణ ప్రతిష్ఠలో ముఖ్య అతిథిగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి





### నూతన వధూవరులకు ఆశీస్సులు అందించిన నేరేడు చంద్రశేఖర్, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

మైలర్ దేవ్ పల్లి, మే 03 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని లక్ష్మీగూడలో జరిగిన పలు శుభకార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు హాజరైయ్యారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేరేడు చంద్రశేఖర్, నూతన వధూవరుల వివాహ వేడుకకు హాజరై, దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి కూడా పాల్గొని, వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు.

వివాహ వేడుక అనంతరం, లక్ష్మీగూడలోని ఉమా మహేశ్వర జగన్నాథ స్వామి దేవాలయంలో జరిగిన ప్రాణ ప్రతిష్ఠా మహోత్సవంలో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై య్యారు . ఈ కార్యక్రమంలో భాగంగా సిద్ధయోగి స్వామి చైత్యానంద జీ పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్‌తో పాటు గుమ్మడి కుమార్, రమేష్ ముదిరాజ్, రాము యాదవ్, అక్కెం రాఘవేందర్ యాదవ్, గంజి రాజు, మైసి రెడ్డి, భాస్కర్, కృష్ణ ముదిరాజ్, నరేష్, మల్లేష్, రిషి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐ ఎన్ టీ యు సి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



### ఐఎన్‌టియుసి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వీట్లు, మజ్జిగ పంపిణీ కార్మికుల శ్రేయస్సు, వారి అభ్యున్నతే ప్రధాన లక్ష్యం మేకల రాజేందర్ రెడ్డి

దేవరకొండ మే 3 ( వార్త వేదిక సూర్య ):-

కార్మికుల శ్రేయస్సు వారి అభ్యున్నతే తనకు ముఖ్యమని ఐ ఎన్ టి యూ జిల్లా ఉపాధ్యక్షులు మేకల రాజేందర్ రెడ్డి అన్నారు. ఐ ఎన్ టీ యూ సీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్మిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఆదివారం కేక్ కట్ చేశారు స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. కొండమల్లేపల్లి పట్టణంలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్



ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రంలో 100 కేజీల పెరుగు అందించి మజ్జిగ పంపిణీ చేశారు. ఆదివారం కావడంతో 2500 మంది ప్రజలు, కార్మికులు మజ్జిగను తాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తుందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నేను ఎల్లవేళలా ముందుంటానన్నారు. ఈ సందర్భంగా కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు మేకల రాజేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఉపసర్పంచ్ కోడిదల పద్మా వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊటుకూరు వేమన్ రెడ్డి, ఐ ఎన్ టి యు సీ జిల్లా లీగల్ అడ్వైజర్ దుగ్గె వెంకన్న, ఎలిమినేటి సాయి, ముచ్చర్ల కర్నాకర్, ఏరుకొండ రాము,కూన భానుచందర్, ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి నారోజు సైదాచారి,బ్రహ్మాచారి, కర్ణకంటి జంగాచారి, ఆదేపు శోభన్, యాదగిరి,శ్రీను, వెంకటయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## జహంగీర్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు : దూదిమెట్ల బాలరాజు యాదవ్

తురకపల్లి ( వార్త వేదిక సూర్య )

ప్రజా కళాకారుడు జహంగీర్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని రాష్ట్ర షిప్ అండ్ గోట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ అన్నారు. ప్రజా కళాకారుడు జహంగీర్

సంస్మరణ సభ ఆదివారం తురకపల్లి మండల కేంద్రంలో నిర్వహించారు. టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్, ఐదీ= ఫౌండేషన్ చైర్మన్ డా.రాజేశ్వరితో కలిసి జహంగీర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలరాజ్ యాదవ్ మాట్లాడుతూ.. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన ఆటపాటలతో ప్రజలను చైతన్య పరచడంలో జహంగీర్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. నిబద్ధత, నికార్సైన కళాకారుడనీ కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కళాకారుడు కృషి చేయాలని కోరారు. అనంతరం జహంగీర్ పై రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కళాకారులు పాల్గొన్నారు.

అదేవిధంగా భువనగిరిలోని గౌస్ నగర్ కు చెందిన జర్నలిస్టు యాదాద్రి జిల్లా యాదవ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు పాక జాంగీర్ తండ్రి పాక.కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో కన్నుమూయగా వారి ఇంటికి వెళ్లి జాంగీర్ కుటుంబాన్ని పరామర్శించారు. కొమరయ్య చిత్రపటానికి ఐదీ= ఫౌండేషన్ చైర్మన్ డా.రాజేశ్వరి గారి తో కలిసి పూలమాలలు వేసి ఇవాళ నేర్పించారు.

## వివాహ వేడుకలో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



దేవరకొండ మే 3 (వార్తా వేదిక సూర్య):-

దేవరకొండ పట్టణం వైష్ణవి ఫంక్షన్ హాల్లో జరిగిన నేరేడుగొమ్ము మండలం, తిమ్మాపురం కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటయ్య – లక్ష్మమ్మ గార్ల కుమారుడు గణేష్ – మహేశ్వరీ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధు–మిత్రులు పాల్గొన్నారు

## జహంగీర్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు : దూదిమెట్ల బాలరాజు యాదవ్

భువనగిరి (వార్త వేదిక సూర్య)



ప్రజా కళాకారుడు జహంగీర్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని రాష్ట్ర షిప్ అండ్ గోట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ అన్నారు. ప్రజా కళాకారుడు జహంగీర్ సంస్మరణ సభ ఆదివారం తురకపల్లి మండల కేంద్రంలో నిర్వహించారు. టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్, ఐదీ= ఫౌండేషన్ చైర్మన్ డా.రాజేశ్వరితో కలిసి జహంగీర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలరాజ్ యాదవ్ మాట్లాడుతూ.. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన ఆటపాటలతో ప్రజలను చైతన్య పరచడంలో జహంగీర్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. నిబద్ధత, నికార్సైన కళాకారుడనీ కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కళాకారుడు కృషి చేయాలని కోరారు. అనంతరం జహంగీర్ పై రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కళాకారులు పాల్గొన్నారు.

అదేవిధంగా భువనగిరిలోని గౌస్ నగర్ కు చెందిన

జర్నలిస్టు యాదాద్రి జిల్లా యాదవ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు పాక జాంగీర్ తండ్రి పాక.కొమురయ్యఇటీవల అనారోగ్యంతో కన్నుమూయగా

వారి ఇంటికి వెళ్లి జాంగీర్ కుటుంబాన్ని పరామర్శించారు. కొమరయ్య చిత్రపటానికి ఐదీ= ఫౌండేషన్ చైర్మన్ డా.రాజేశ్వరి గారి తో కలిసి పూలమాలలు వేసి ఇవాళ నేర్పించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ మే 3 ( వార్త వేదిక సూర్య):-

చందంపేట మండలం పోలేపల్లి ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నాగిళ్ల పెద్దులు-సుగుణమ్మ గార్ల కుమారుడు నాగిళ్ల శివకుమార్-లక్ష్మమ్మ ల వివాహ వేడుకలలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,సర్పంచ్ నోముల శ్రీనయ్య,అందుగుల సైదులు, నాగిళ్ల మల్లేష్,కావటి నరసింహ నాగిళ్ల విజయ్ నాగిళ్ల రవి,సల్వాది పెద్దులు, నాగిళ్ల రాఘవేందర్,నోముల సాయిలు, కొమ్ము సైదులు, భాస్కర్, నాగరాజు, జనార్ధన్, ప్రేమ్ సాగర్, శివ,లవ కుమార్, మధు,తదితరులు పాల్గొన్నారు

## నూతన వధువు వరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ , నేనావత్ కిషన్ నాయక్

దేవరకొండ మే 3 ( వార్తా వేదిక సూర్య):-



దేవరకొండ మండలం లోని జర్పుల తండా గ్రామానికి చెందిన జర్పుల వగ్య నాయక్- నీల ల కుమార్తె ప్రసన్న- మహేష్ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్, నేనావత్ కిషన్ నాయక్ వారి వెంట పార్టీ నాయకులు కేతావత్ హరిలాల్ నాయక్,నేనావత్ నర్సింహా , గణేష్ నాయక్, నేనావత్ నాగార్జున, చిత్రం రమేష్, ఆంగోత్ సంతోష్, రవి, గోపి తదితరులు పాల్గొన్నారు

## అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న బహుజన మేధావి డాక్టర్ యేకుల రాజారావు

దేవరకొండ మే 3 (వార్తా వేదిక సూర్య):-



హైదరాబాద్, మన్నెగూడ బీ ఎం ఆర్ సర్తా ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ కుమారుడి వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన బహుజన మేధావి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ యేకుల రాజారావు వారి వెంట మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి, మలమహానాడు దేవరకొండ మండల అధ్యక్షులు బత్తుల దినాకర్ , మాల మహానాడు డిండి మండల అధ్యక్షులు నారిమల్ల మల్లేష్, మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం సీనియర్ నాయకులు గోరటి అంజి మాల మహానాడు పాతుకుల రామకృష్ణ, మాల మహానాడు సోషల్ మీడియా కోఆర్డినేటర్ చేపూరి మురళి, తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షాల కు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : సీపీఎం

నల్లగొండ బ్యూరో, మే 3 (వార్తా వేదిక సూర్య )



బలమైన ఈదురుగాలులకు,అకాల వర్షాల కు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఎం నల్లగొండ పట్టణ దండెంపల్లి సత్తయ్య ఒక ప్రకటన డిమాండ్ చేశారు. ఈదురు గాలుల వల్ల నిమ్మ, మామిడి కాయలు నేలరాలయన్నారు. కొనుగోలు కేంద్రాలలో దాన్యం తడిసిందని పేర్కొన్నారు. తడిసిన ధాన్యానికి ఎలాంటి కొర్రీలు పెట్టకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వాతావరణ పరిస్థితులను బట్టి వెంట వెంటనే కాంటాలు వేసి ధాన్యం ఎగుమతి చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేసే దందాలను వెంటనే అరికట్టాలి



### డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్

నల్లగొండ బ్యూరో, మే 3 (వార్తా వేదిక సూర్య )

దేవాలయాలలో హుండీ లెక్కింపు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసి డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేసే ఇలాంటి దందాలను వెంటనే అరికట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక డివైఎఫ్ఐ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ, నిరుద్యోగుల ఆశలను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేసే మోసగాళ్లపై పోలీసులు, సంబంధిత అధికారులు ప్రత్యేక దర్యాప్తు చేపట్టి కఠినంగా శిక్షించాలని పిలుపునిచ్చారు.

యువత ఎటువంటి ఉద్యోగ అవకాశమైనా ముందుగా అధికారిక ప్రకటనలు, నమ్మకమైన వనరుల ద్వారా ధృవీకరించుకుని మాత్రమే స్పందించాలని సూచించారు.

నల్గొండ జిల్లాలో ఇలాంటి మోసపూరిత చర్యలు పునరావృతం కాకుండా కట్టడి చేయడం ప్రభుత్వ బాధ్యత అని, నిరుద్యోగులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సమావేశంలో స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా ఆఫీస్ బేరర్స్ పుల్లెంల శ్రీకర్, పతని శ్రీను, గుండాల నరేష్, కట్ట లింగస్వామి, పాలాది కార్తీక్, కందే యాదగిరి, పోకల శశిధర్, తరి రామకృష్ణ, ఏడుకొండలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 7 ని రద్దు చేయాలి




### సాగర్ల కరుణాకర్ యాదవ్ బీసీ విద్యార్థి సంఘం యూనివర్సిటీ అధ్యక్షులు నల్ల మధు యాదవ్ బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు

నల్లగొండ బ్యూరో, మే 3 (వార్తా వేదిక సూర్య )

పేదవిద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తీసుకువస్తే, 2026 లో నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేసేందుకు జీఓ నెంబర్ 7 ను తీసుకొచ్చిందని యూనివర్సిటీ అధ్యక్షులు సాగర్ల కరుణాకర్ యాదవ్, నల్ల మధు యాదవ్ నల్గొండ జిల్లా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. ఆదివారం ఆ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ ముందు ఫీజురీయింబర్స్మెంట్స్కు స్కీమ్ను నీరుగారిచే జీఓ నెంబర్ 7 ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ..ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను నాలుగేండ్లుగా ప్రభుత్వాలు విడుదల చేయకపోవడంతో కొన్ని కళాశాల యజమాన్యాలు హైకోర్టుకు వెళ్లారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున విద్యార్థుల పక్షాన బలమైన వాదనలు వినిపించాల్సిన ప్రభుత్వం ఫీజురీయింబర్స్మెంట్ స్కీమ్ను దశలవారీగా రద్దు చేసే కుట్రలో భాగంగానే కోర్టుకు సరైన వాదనలు వినిపించలేదని ఆరోపించారు. దీంతో విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేసుకోవచ్చని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఫీజురీయింబ్స్మెంట్ స్కీం ను యథావిధిగా కొనసాగిస్తామని హైకోర్టుకు నివేదించాల్సిన ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా యజమాన్యాల ఖాతాలకు కాకుండా విద్యార్థుల ఖాతాలకే ఫీజుల నిధులు చెల్లిస్తామని తేనె బూసిన కత్తిలా జీవో నెంబర్ 7 ను విడుదల చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గురు చరణ్ మహేష్, తరుణ్, విగ్నేష్, రవి,మనోజ్ తదితరులు పాల్గొనడం జరిగినది.

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా నల్గొండలో నిర్వహించిన జాబ్ మేళా విజయవంతం



### జిల్లా యువజన సర్వీసులు,క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ

నల్లగొండ బ్యూరో, మే 3 (వార్తా వేదిక సూర్య )

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన జాబ్ మేళా విజయవంతంగా నిర్వహించబడిందని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి మొహమ్మద్ అక్బర్ అలీ తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రైవేట్ సంస్థలు పాల్గొని, అర్హత కలిగిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలను అందించాయని,

ఈ సందర్భంగా ఉద్యోగార్థులతో ప్రత్యక్షంగా సమావేశమై, ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాల ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, భవిష్యత్ కెరీర్ అభివృద్ధికి అనుభవం ఎంత ముఖ్యమో తెలియజేయబడిందని, ఉద్యోగంలో స్థిరత్వం ద్వారా నైపుణ్యాలు పెంపొందించుకోవచ్చని, దీర్ఘకాలికంగా మంచి అవకాశాలు పొందవచ్చని అభ్యర్థులను ప్రోత్సహించారన్నారు.

జిల్లా అధికారులు మరియు సంబంధిత విభాగాల సమన్వయంతో కార్యక్రమం సజావుగా జరిగిందని,ఈ జాబ్ మేళా ద్వారా అనేక మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించాయన్నారు.

మే 2 న 125 కంపెనీలు ,2000 మంది ఉద్యోగార్థులు హాజరు కాగా, 3 న 23 కంపెనీలు ,150 మంది ఉద్యోగార్థులు హాజరైనట్లు తెలిపారు.




## మనిషికి ఆరోగ్యమే గొప్ప సంపద

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, మే 3 (వార్తా వేదిక సూర్య )



మనిషికి ఆరోగ్యమే గొప్ప సంపద అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.శారీరక, మానసిక దృడత్వం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం ,ఆరోగ్యం పట్ల ప్రజలలో అవగాహన కల్పించే నిమిత్తం సొసైటీ ఫర్ తెలంగాణ రన్ ఆధ్వర్యంలో అవంతిక కన్స్ట్రక్షన్స్, ఆరోగ్య హాస్పిటల్స్ సహకారంతో ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానం నుండి ఏర్పాటుచేసిన 2 కె,5కే ,10 కే రన్ లను జిల్లా ఎస్పి .శరత్ చంద్ర పవర్ లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో ప్రజల ఆరోగ్య విషయమై ఇలాంటి రన్ లు నిర్వహించడం సంతోషమని అన్నారు. త్వరలోనే యోగా దినోత్సవం రానందని, ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో అలవాటుగా మార్చుకోవాలని, అప్పుడే మన పనులు మనం ఎలాంటి ఒత్తిడి లేకుండా నిర్వర్తించుకోగలుగుతామన్నారు. సమాజంలోని ప్రజలందరూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్యంగా ఉండటమే ముఖ్య ఉద్దేశమని, అలాంటి భావనను ప్రజల్లో తీసుకొచ్చేందుకు ఇలాంటి రన్ లు ఉపయోగపడతాయని అన్నారు. వీటివల్ల మనం ఏ పని చేసినా విజయం సాధించేందుకు అవకాశం ఉంటుందని, ఆరోగ్యానికి మించిన గొప్ప సంపద మరొకటి లేదని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో ఆరోగ్యం విషయమై 5 కే, 10 కే, 2 కె రన్ లు నిర్వహించడం సంతోషమని, ఇటువంటి కార్యక్రమాలు జిల్లాలో మరిన్ని నిర్వహించాలని కోరారు. ప్రతి మనిషి జీవితంలో శారీరక, మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండాలని, రోజువారీ కార్యక్రమంలో దీనిని అలవాటు చేసుకోవాలని, రాష్ట్ర ,జాతీయ స్థాయిలో ఇలాంటి కార్యక్రమాల ద్వారా నల్గొండ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. సొసైటీ ఫర్ తెలంగాణ మగ్గారి శ్రీనివాసరావు, వాకర్స్ అసోసియేషన్ బండారు ప్రకాష్, డాక్టర్ పుల్లారావు ,డాక్టర్ రమేష్, అనితా రాణి ,డిఎస్పి శివరామిరెడ్డి, ఇతర అధికారులు, తదితరులు, ప్రజలు పెద్ద ఎత్తున 10 కే, 5 కే, 2 కే రన్ లో పాల్గొన్నారు . సుమారు వెయ్యి మంది వరకు ఈ రన్ లో పాల్గొన్నారు.

## మూడు జిల్లాల్లో కేటీఆర్ పర్యటన.. పూర్తి షెడ్యూల్..!

సంగారెడ్డి (వార్తా వేదిక సూర్య )



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం మూడు జిల్లాల పర్యటనతో బిజీగా ఉండనున్నారు. తొలుత సంగారెడ్డిలో అనంతరం కరీంనగర్, సిరిసిల్లలో కేటీఆర్ పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. సంగారెడ్డి జైలులో ఉన్న మన్నె క్రిశాంక్‌ను, కరీంనగర్‌లో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పీఎంజే జువెల్లర్స్ సిబ్బందిని పరామర్శించి.. సిరిసిల్లలో బీజేపీ కౌన్సిలర్ బోలగం నాగరాజును కార్యకర్తల సమక్షంలో కేటీఆర్ బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తారు.

సోమవారం ఉదయం 9 గంటలకు నార్సింగి నివాసం నుంచి కేటీఆర్ సంగారెడ్డి నియోజకవర్గానికి బయలుదేరుతారు. అక్రమ కేసులో అరెస్టై.. సంగారెడ్డి జైలులో ఉన్న మాజీ కార్పొరేషన్ చైర్మన్ మన్నె క్రిశాంక్‌తో ఆయన ములాఖత్ అవుతారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతారు. అక్కడి నుంచి 11 గంటలకు సంగారెడ్డి నియోజకవర్గం, సదాశివపేట మార్కెట్ యార్డులో శనిగల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తారు.

అనంతరం.. 11:30 గంటలకు సదాశివపేట నుంచి కరీంనగర్‌కు కేటీఆర్ బయలుదేరుతారు. స్థానిక జ్యోతినగర్‌లో నిందితుల తుపాకీ కాల్పుల్లో గాయపడి వెంకటాద్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నరావీజీ జ్యువెలరీ సిబ్బందిని మధ్యాహ్నం 3 గంటలకు పరామర్శిస్తారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో సాయంత్రం 5 గంటలకు బీజేపీ కౌన్సిలర్ బోలగం నాగరాజుకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి.. బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తారు. అనంతరం పలు ప్రైవేట్ కార్యక్రమాలు శుభకార్యాలకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు హాజరవుతారు.



## వైద్య పరీక్షలను ఏడాదికి ఒకసారి చేయించుకుంటే సరిపోదా..

ప్రస్తుత జీవనశైలిలో ఆరోగ్య సమస్యలు వేగంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేవలం సంవత్సరానికి ఒకసారి చేసే హెల్త్ చెక్‌ప్‌లపై మాత్రమే ఆధారపడడం సరిపోదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో ఏదైనా అసహజ లక్షణం కనిపించినప్పుడు లేదా ఏదో తేడాగా ఉంది అనే భావన కలిగినప్పుడు, తదుపరి వార్షిక పరీక్ష వరకు వేచి ఉండకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం అవసరమని వారు సూచిస్తున్నారు. ప్రత్యేకంగా కుటుంబంలో ఇప్పటికే వ్యాధుల చరిత్ర ఉన్నవారు లేదా మధుమేహం, రక్తపోటు వంటి రిస్క్ ఫ్యాక్టర్స్ ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. ఇలాంటి వారికి వైద్యులు ప్రతి 3 నుంచి 6 నెలలకు ఒకసారి పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు. ఇది వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి నియంత్రించడానికి సహాయపడుతుంది.

ప్రివెంటివ్ అవేర్‌నెస్..

అదే విధంగా ప్రివెంటివ్ అవేర్‌నెస్ అంటే కేవలం టెస్టులు చేయించుకోవడం మాత్రమే కాదు, శరీరాన్ని అర్థం చేసుకోవడం, చిన్న మార్పులను గుర్తించడం, సమయానికి చర్యలు తీసుకోవడం కూడా అంతే ముఖ్యమైనవి. జీవనశైలి సంబంధిత వ్యాధులను తొలిదశలో గుర్తిస్తే, వాటిని నియంత్రించడం లేదా కొన్ని సందర్భాల్లో పూర్తిగా తగ్గించడం కూడా సాధ్యమవుతుంది.

ప్రతి ఏడాది చేయించుకోవాలి..

వార్షిక హెల్త్ చెకలు ఆరోగ్య స్థితి గురించి ఒక సమగ్ర దృశ్యాన్ని ఇస్తాయి. కానీ అవి ఒక్కటే సరిపోవు. నిజమైన ఆరోగ్య సంరక్షణ రోజువారీ జీవనశైలిలో తీసుకునే నిర్ణయాలు, అలవాట్లు, శరీరంలో మార్పులను గమనించే శ్రద్ధలో ఉంటుంది.కాబట్టి ప్రతి ఏడాది హెల్త్ చెక్‌ప్ చేయించుకోవడం మంచిదే. అయితే అదే ఒక్కటిపై ఆధారపడకుండా, ఏడాది పొడవునా శరీర సంకేతాలను గమనిస్తూ, అవసరమైనప్పుడు వెంటనే స్పందించడం ఎంతో ముఖ్యం. ఎందుకంటే జీవనశైలి వ్యాధుల విషయంలో అప్రమత్తతే ఆరోగ్యానికి నిజమైన రక్షణగా నిలుస్తుందని నిపుణులు తెలియజేస్తున్నారు.

## నల్లగొండలో గాలి వాన బీభత్సం..

### తడిసిన ధాన్యం.. వీడియో..!

నల్లగొండ, (వార్తా వేదిక సూర్య )



నల్గొండలో హఠాత్తుగా గాలివాన బీభత్సం సృష్టించింది. పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద ఆదివారం అకస్మాత్తుగా ఈదురుగాలుతో కూడిన వాతావరణం భయపెట్టగా.. ఐదు నిమిషాల పాటు వాన దంచికొట్టింది. బలమైన గాలుల తీవ్రతకు జంక్షన్‌లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు నేలకొరిగి రోడ్డుపై చెల్లాచెదరుగా పడ్డాయి. వర్షం ధాటికి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ఒక్కసారిగా వాతావరణం మారిపోవడంతో నల్గొండలో గాలివానతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. బలమైన గాలులు, వర్షం కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కారు--ఆటో ఢీకొనడంతో ఆటోలో ఉన్న మహిళ కిందపడింది. ఆమె కారు కింద పడబోతుండగా డ్రైవర్ సమయస్ఫూర్తితో వాహనాన్ని పక్కకు మళ్లించడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

ఐదు నిమిషాలే కురిసినా.. ఈ గాలి--వాన ప్రజలను ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురిచేసింది. ఐకేపీ సెంటర్(×ఖూజవత్‌వతీ) వద్ద వరి ధాన్యంపై కప్పిన టార్పాలిన్ కవర్లు గాలికి ఎగిరి పక్కన పడడంతో ధాన్యం కొంతమేరకు తడిసిపోయింది,

## కన్నులపండువగా 'స్వరలయ' సప్తమ వార్షికోత్సవం..

### ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శనలు..!



'స్వరలయ ఆర్ట్స్ సింగపూర్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ' సప్తమ వార్షికోత్సవం ఏప్రిల్ 25న వైభవంగా జరిగింది. శివకృష్ణ దేవాలయం ఫంక్షన్ హాలు వేదికగా ఆద్యంతం కన్నులపండువగా వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరలయ సంస్థ విద్యార్థుల సంగీత, కూచిపూడి నృత్య ప్రదర్శనలతో ఆహూతులను అలరించారు. కుమారి శ్రీ విద్య పంతువరాళి రాగంలో "ఎన్నగాను రామభజన" త్యాగరాజ కీర్తనను హృద్యంగా ఆలపించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.

ప్రొఫెసర్ శ్రీ బి.వి.ఎస్. చౌదరి, శ్రీమతి రాజ్యలక్ష్మి చౌదరిగార్ల సమక్షంలో జరిపిన సప్తమ వార్షికోత్సవ వేడుకకుసురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు ముఖ్య అతిధిగా విచ్చేశారు. స్వరలయ వ్యవస్థాపక అధ్యక్షురాలు, గురు శేషుకుమారి సంగీత ప్రదర్శనలో ఆలపించిన త్యాగరాజ కీర్తన "ప్రక్కల నిలబడి", ఒక "మీరా భజన్", విద్యార్థులతో కలిసి చేసిన జానపద గీతం ప్రేక్షకుల నుండి విశేష ప్రశంసలు అందుకున్నాయి.

అనంతరం తెలుగు విశ్వవిద్యాలయం గ్రేడ్, యూనివర్సిటీ కోర్సుల్లో ఉత్తీర్ణులైన సంగీత విద్యార్థులకు వీసీ నిత్యానంద రావు అర్హతా పత్రాలు, ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేషు కుమారి



సంగీత ప్రస్థానాన్ని ప్రశంసించారు. 'చదివింది ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ అయినా చిన్నతనం నుంచీ సంగీతం పట్ల ఉన్న ఆసక్తి, అనురక్తి కర్నాటక సంగీత రీతులను, లోతులను కొలిచేలా, సంగీత కళను భావితరాలకి అందించేలా ఆమెను నడిపిస్తున్నాయి అని ఆయన అభినందించారు. స్వరలయ విద్యార్థులు భవిష్యత్తులో కర్నాటక సంగీతరంగంలో తమవైన విజయాలు సాధించాలని నిత్యానంద రావు ఆకాంక్షించారు.

హార్మనీ, హ్యాస్ అధ్యక్షురాలు శ్యామల ప్రసంగిస్తూ.. 2025లో తిరుపతిలో అన్నమాచార్య 500వ జయంతి ఉత్సవాలలో చేసిన సంగీత కచేరీ, శేషుకుమారి వంశీ-సీల్వెల్ ఫౌండేషన్ వారి మంగళంపల్లి బాలమురళీకృష్ణ అవార్డ్ అందుకోవడం స్వరలయసంస్థ సాధించిన కొత్త మైలురాళ్లని కొనియాడారు. గురు శేషు కుమారిని "సింగపూర్ గాన కోకిల"గా అభివర్ణిస్తూ, ఆమె శిష్యులు ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శ్యామల ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇదే సందర్భంలో కుమారి మనోజ్ఞ అనే గాత్ర సంగీత విద్యార్థి మాట్లాడుతూ.. కర్నాటక గాత్ర సంగీతాన్ని ఒక నా-శ్రీవజవశ్రీ ఆప్షనల్ సబ్జెక్టుగా తీసుకుని పరీక్షలు రాసేందుకు మీజు (సింగపూర్ విద్యాశాఖ) తాను అనుమతి సాధించడం విశేషమనీ, ఇది తన గురువు ఇచ్చిన స్ఫూర్తి, మార్గదర్శకత్వం వల్లనే సాధ్యమైందనీ చెప్పారు. సంగీతాన్ని ఒక సబ్జెక్టుగా తీసుకోవడంతో ఇటు సంగీతంలో కృషి, అటు చదువుకునే సమయాన్ని సమర్థవంతంగా వాడుకోవడం వీలవుతోందని ఆ విద్యార్థి తెలిపారు.

ఈ సంవత్సరం స్వర లయ ఆర్ట్స్ తన కార్యకలాపాలను విస్తరించి, గురు కృష్ణ శృతి మార్గదర్శకత్వంలో కూచిపూడి నృత్యాన్ని ప్రవేశపెట్టినట్లు శేషుకుమారి వివరించారు. సప్తమి వార్షికోత్సవ వేడుకలో మరో ప్రత్యేక ఆకర్షణగా, గురు శేషుకుమారి తాళం, రాగం నేర్పించేందుకు వినూత్నమైన సంగీత ఆటలను ప్రవేశపెట్టారు. వీటిని ప్రత్యక్షంగా వేదికపై నిర్వహించడం ద్వారా.. సంగీత శిక్షణలో ఒక కొత్త పోకడను పరిచయం చేశాయి.

యూటీఐఏఈసీ చైర్మన్ శ్రీ రాయ్, ట్రెజరర్ వీ. అదేశ్ బాబు, కళ, శివ కృష్ణ ఆలయ చైర్మన్, మేనేజర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ సాంస్కృతిక కళాసారధి అధ్యక్షులు కవుటూరి రత్నకుమార్, కాకతీయ సబ్బు, సింగపూర్ తెలుగు వనితలు సమూహం నుండి క్రాంతి, జయ, దీపు, రేఖ, రాణి, గాయత్రి వంటి అతిథుల సమక్షంలో ఈ కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది.పిల్లల ఉత్సాహభరితమైన ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించి, వేడుకను విజయవంతం చేశాయి. ముఖ్యంగా.. సౌజన్య చక్కటి వ్యాఖ్యానంతో కార్యక్రమాన్ని రక్తి కట్టించారు. స్వర లయ ఆర్ట్స్ సింగపూర్‌లో భారతీయ సాంప్రదాయ సంగీతం, నృత్య సంప్రదాయాలను ప్రోత్సహిస్తూ, అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతోంది.

## బండ్ల గణేష్ కూతురి నిశ్చితార్థం.. హాజరైన చిరంజీవి దంపతులు



ప్రముఖ నటుడు, నిర్మాత బండ్ల గణేశ్ కుటుంబంలో హంగామా నెలకొంది. ఆయన కూతురు జనని నిశ్చితార్థ వేడుక ఆదివారం ఉదయం అట్టహాసంగా జరిగింది. ఈరోజు హైదరాబాద్‌లో జరిగిన నిశ్చితార్థ వేడుకకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై, కాబోయే వధూవరులను ఆశీర్వచనాలు అందించారు. త్వరలోనే పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సూర్యతేజతో జనని వివాహం జరగనుంది. ఇక ఈ రోజు జరిగిన నిశ్చితార్థ వేడుకకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు, స్టార్ కమెడియన్ బ్రహ్మానందం, దర్శకుడు శ్రీను వైట్ల, శివాజీ, కోన వెంకట్, సి. కళ్యాణ్, విజయవాడ మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ తదితరులు హాజరయ్యారు. ుశీబతీఱర్ణవర్ఱఆ్ఞఱశీఅం

బండ్ల గణేష్ కుమార్తె జనని వివాహం త్వరలోనే జరగబోతోందని అధికారికంగా ప్రకటించారు. ఈ ఆనందకరమైన విషయాన్ని గణేష్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.ఇక కొద్ది రోజుల క్రితం..

"శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు. ఆ దేవుడి ఆశీస్సులు, మా పెద్దల దీవెనలతో త్వరలో మా ఇంట్లో జరగబోయే శుభకార్యం" అంటూ ప్రారంభించిన ఆయన, కాబోయే వరుడు సూర్యతేజ చిలుకూరి, తన కుమార్తె జనని వివాహానికి సంబంధించి 'పసుపు కుంకుమ కార్యక్రమం' నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలను కూడా ఆయన షేర్ చేయగా, అందులో ఇరు కుటుంబాల సభ్యులు, కాబోయే అల్లుడు కూడా కనిపించారు. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ఈ శుభవార్త తెలిసిన వెంటనే సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు బండ్ల గణేశ్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలులిపారు. ఆయన కూతురు వివాహం సందర్భంగా అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కెరీర్ ప్రారంభంలో బండ్ల గణేశ్ పలు సినిమాల్లో కమెడియన్‌గా, సహాయక నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. సూర్యవంశం, సుస్వాగతం, నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి, పోకిరి వంటి ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అనంతరం నిర్మాతగా మారి 'పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్స్' బ్యానర్ స్థాపించి ఆంజనేయులు, గబ్బర్ సింగ్, టెంపర్, బాద్‌షా, గోవిందుడు అందరివాడేలే వంటి హిట్ సినిమాలను నిర్మించారు.



## ప్రసార భారతి కొత్త చైర్మన్‌గా ప్రసూన్ జోషి!

ప్రముఖ సినీ గీత రచయిత, కేంద్ర సెన్సార్ బోర్డు మాజీ చైర్మన్ ప్రసూన్ జోషికి కేంద్ర ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ప్రసార భారతి చైర్మన్‌గా ఆయన్ను నియమిస్తూ భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఈ పదవిలో ఉన్న నవనీత్ కుమార్ సెహగల్ రాజీనామా చేయడంతో, ఆ ఖాళీని ప్రసూన్ జోషితో భర్తీ చేయబోతున్నాడు. కేవలం చిత్ర పరిశ్రమలోనే కాకుండా అడ్వర్టైజింగ్ మరియు కమ్యూనికేషన్ రంగాల్లో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన జోషి, మెక్కాన్ వరల్డ్ గ్రూప్ ఇండియాకు సీఈఓగా కూడా వ్యవహరించారు. రంగ్ దే బసంతి', 'తారే జమీన్ పర్' వంటి చిత్రాలతో జాతీయ అవార్డులను, భారత ప్రభుత్వం నుంచి పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నాడు జోషి.

## అకాల వర్షంతో మొక్కజొన్న, ధాన్యం పంటకు అపార నష్టం

కారేపల్లి : (వార్తా వేదిక సూర్య )

అకాల వర్షంతో చేతికొచ్చిన మొక్కజొన్న పంటలు నేలకొరకడంతో పాటు కల్లంలో ఎండబోసిన ధాన్యం తడిసి ముద్దవ్వడంతో రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. పండుగలా కనిపించిన పంట చేలు ఒక్కసారిగా వర్షం ధాటికి నేలమట్టమయ్యాయి.

ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో సింగరేణి (కారేపల్లి) మండల పరిధిలోని పలు గ్రామాల్లో వచ్చిన వర్షంతో మొక్కజొన్న పంట పూర్తిగా నేలకొరిగింది. కోతకు సిద్ధంగా ఉన్న మొక్కజొన్న పంట గాలి వానకు తట్టుకోలేక వాలిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. విత్తనాల నుంచి ఎరువుల వరకు భారీ ఖర్చులు పెట్టిన రైతులు,అప్పులు చేసి సాగు చేసిన పంటలు కళ్లముందే నాశనమవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఒక్క వానతో తమ కష్టం నీటిలో కలిసిపోయింది అంటూ రైతులు కన్నీరు పర్యంత మయ్యారు. మండల పరిధిలోని మాదారం గ్రామంలో ఇటీవల కారేపల్లి విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీంతో రైతులు పెద్ద మొత్తంలో ధాన్యాన్ని అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ఎండలో ఆరబెట్టారు.



సుమారు పదివేల ధాన్యం బస్తాలకు పైగా కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్నాయి. సరిపడా బస్తాలు లేకపోవడం, ధాన్యం బస్తాలను ట్రాన్స్‌పోర్టు చేయడానికి లారీలు లేకపోవడం వల్ల నిల్వ ఉంచిన బస్తాలు వర్షంలో తడవలసిన పరిస్థితి నెలకొన్నది. సింగరేణి మండల వ్యాప్తంగా 8800 ఎకరాలలో రైతులు మొక్కజొన్న సాగు చేశారు. తక్షణమే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని అంచనా వేసి పరిహారం ప్రకటించాలని రైతులు డిమాండ్ చేసున్నారు.



# ఈసారి సులువుగా నీట్..!

## జీవశాస్త్రంలో అత్యధిక మార్కులు వచ్చే అవకాశం.. రసాయన శాస్త్రంలో ఐదారు ప్రశ్నలే కఠినం

హైదరాబాద్, మే 3 (వార్తా వేదిక సూర్య )

దేశంలోని వైద్యకళాశాల్లో ఎంబీబీఎస్, డెంటిస్ట్రీ తదితర కోర్సుల్లో చేరేందుకు ఉద్దేశించిన ప్రవేశ పరీక్ష నీట్ యూజీ-2026 ప్రశ్నపత్రం మోడరేట్‌గా ఉందనే అభిప్రాయం వ్యక్తమైంది. సాపేక్షంగా బయాలజీ సులువుగా ఉంది. చాలావరకు ప్రశ్నలు ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల నుంచి అడిగారు. ఎక్కువ ప్రశ్నలు స్టేట్‌మెంట్ ఆధారంగా ఇవ్వడంతో బయాలజీలో సమాధానాలు గుర్తించేందుకు గంటసేపు పట్టింది. రసాయన శాస్త్రంలో అడిగిన ప్రశ్నల నిడివి ఎక్కువ కాగా వాటి స్థాయి ప్రామాణికంగా ఉంది. ఆర్గానిక్, ఇనార్గానిక్, ఫిజికల్ కెమిస్ట్రీల మధ్య సమతుల్యత పాటించారు. ఫిజిక్స్ మోడరేట్ నుంచి కష్టంగా ఉంది. స్టేట్‌మెంట్‌లు, డయాగ్రమ్‌ల ఆధారంగా ప్రశ్నలు ఉన్నాయి. కాలిక్యులేషన్స్ ఎక్కువ. కాగా, రాష్ట్రంలో నీట్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. తెలంగాణ నుంచి మొత్తం 73,024 మంది రిజిస్టర్ చేసుకోగా.. 71,304మంది (97.64శాతం) పరీక్షకు హాజరయ్యారని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రవ్యాప్తంగా 1,720 మంది గైర్హాజరయ్యారు. నిమిషం ఆలస్యం నిబంధనను అమలు చేయడంతో పలువురు విద్యార్థులు పరీక్ష రాయలేకపోయారు. కన్నీరు పెట్టుకుంటూ నిరాశగా వెనుదిరిగారు. కాగా, విద్యార్థుల అంచనాలను తలకిందులు చేస్తూ ప్రశ్నపత్రం ఈసారి చాలా సులువుగా ఇచ్చారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్‌లోని ప్రశ్నలనే ఎక్కువగా ఇచ్చారని చెబుతున్నారు. గతేడాది భౌతిక శాస్త్రం ప్రశ్నలు విద్యార్థులను బెంబేలెత్తించాయి. 12-15 ప్రశ్నలకు జవాబులు ఇవ్వడమే విద్యార్థులకు కష్టమైంది. ఈసారి భౌతికశాస్త్రం విభాగంలో 25-30 ప్రశ్నలకు సగటు విద్యార్థి కూడా సరైన జవాబులిచ్చేలా ప్రశ్నపత్రం ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఓ 4-5 ప్రశ్నలు మాత్రం విద్యార్థులను గందరగోళంలోకి నెట్టేలా ఉన్నాయని చెబుతున్నారు. ఇక, రసాయన శాస్త్రంలో ఐదారు ప్రశ్నలే ట్రిక్కీగా ఇవ్వగా.. విద్యార్థులు వీటిలో తప్పులు చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. జీవశాస్త్రంలో అన్నీ తేలిగ్గానే ఇచ్చినట్లు విద్యార్థులు చెప్పారు. బయాలజీలో 360 మార్కులకుగాను ఈసారి మెజార్టీ విద్యార్థులు 350 వరకు మార్కులు సాధించే అవకాశం ఉంటుందని నిపుణులు వెల్లడించారు. మొత్తమ్మీద పేపర్ నిడివి ఎక్కువ, ట్రికీ కాలిక్యులేషన్స్ కారణంగా కటాఫ్ పది నుంచి పదిహేను మార్కులు పెరగవచ్చని హైదరాబాద్‌లోని ఎక్స్‌లెన్సియాకు చెందిన పవన్ కుమార్ వెల్లడించారు.

**జనరల్‌లో 460-480 స్కోర్ చేస్తే సీటు గ్యారంటీ!**

తెలంగాణలో 8,500 వరకు ఎంబీబీఎస్ సీట్లున్నాయి. కన్వీనర్ కోటాలో సీటు దక్కాలంటే జనరల్ కేటగిరి విద్యార్థులు ఈసారి కనీసం 460-480 మార్కులకు పైగా స్కోర్ చేయాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. గతేడాది జనరల్ కేటగిరిలో 405 స్కోర్ చేసిన వారికి తెలంగాణలో కన్వీనర్ కోటాలో సీటు దక్కింది. రిజర్వేషన్ కోటా400 పైచిలుకు మార్కులు వచ్చిన వారికి ఏ కేటగిరిలో సీటు వచ్చింది. ఈ ఏడాది ప్రశ్నపత్రం సులువుగా ఉండడంతో విద్యార్థులకు వచ్చే మార్కులు భారీగా పెరిగే అవకాశముంది. గత ఏడాది జనరల్ కేటగిరిలో నీట్ కటాఫ్ మార్కులు 144 ఉండగా, ఈసారి అది 150-160 మధ్యలో ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

**నెలాఖరుకు కీ, జూన్‌లో ఫలితాలు**

నీట్-2026 ఫలితాలు జూన్ రెండో వారంలో వెల్లడయ్యే అవకాశం ఉందని ఎన్టీఏ వర్గాలు పేర్కొన్నాయి. ఈ నెలఖారులోగా కీ విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 820కి పైగా ఉన్న వైద్య కళాశాలలో 1.29 లక్షల ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. 22.79 లక్షల మందికిపైగా నీట్-2026 పరీక్షకు హాజరైనట్లు తెలుస్తోంది. దీంతో ఒక్కో సీటుకు సగటున 1,718 మంది పోటీ పడుతున్నారు. ఈ ఏడాది కూడా అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువగా పరీక్షకు హాజరయ్యారు. తెలంగాణలోని 35 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 4,390 ఎంబీబీఎస్ సీట్లున్నాయి. ప్రైవేటులోనూ కలిపితే ఆ సంఖ్య 8,500 వరకు ఉంది.

**460 స్కోర్ చేస్తే కన్వీనర్ కోటా సీటు**

ఈసారి పేపర్ చాలా తేలిగ్గా రావడంతో విద్యార్థులు ఎక్కువ మార్కులు సాధించవచ్చు. 685 మార్కులు స్కోర్ చేస్తే ఆలిండియా స్థాయిలో వెయ్యిలోపు ర్యాంకు వచ్చే అవకాశం ఉంటుంది. తెలంగాణలో 460-480 మార్కులు సాధించే జనరల్ కేటగిరి విద్యార్థులకు కన్వీనర్ కోటాలో సీటు వస్తుంది. అదే ఏపీలో అయితే 570 వరకు స్కోర్ చేయాల్సి ఉంటుంది.

– డి. శంకర్‌రావు, డీన్, శ్రీచైతన్య కాలేజీ, కూకట్‌పల్లి

# బకాయిలపై ఏం చేద్దాం?

## విద్యుత్తు శాఖకు రూ.55 వేల కోట్ల బకాయిలు

హైదరాబాద్, మే 3 (వార్తా వేదిక సూర్య ):

రాష్ట్రంలో విద్యుత్ శాఖకు వివిధ ప్రభుత్వ సంస్థల నుంచి పెద్దమొత్తంలో బకాయిలు ఉన్న విషయాన్ని సర్కారు తీవ్రంగా పరిగణిస్తోంది. ఇరిగేషన్ శాఖ నుంచి పలు ఎత్తిపోతల పథకాలకు సంబంధించి రూ.26 వేల కోట్లు, మిషన్ భగీరథ రూ.5వేల కోట్లు, పంచాయతీరాజ్, మునిసిపాలిటీలు కలిపి రూ.6 వేల కోట్లతోపాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు కలిపి మొత్తం సుమారు రూ.55 వేల కోట్లకు పైగా విద్యుత్ శాఖకు చెల్లించాల్సి ఉంది. ఇటీవల నిర్వహించిన పలు సమీక్షల్లో అధికారులు ఈ బకాయిల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. మరోవైపు విద్యుత్ శాఖ కూడా సింగరేణి సంస్థకు రూ.వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. దీంతో ఏవైనా అవసరాల నిమిత్తం ప్రభుత్వం రుణాల కోసం బ్యాంకులు, ఇతర సంస్థల వద్దకు వెళ్లినప్పుడు.. ఈ బకాయిల అంశం తెరపైకి వస్తోంది. రుణాలను తిరిగి చెల్లించేందుకు ఉన్న అవకాశాలు, ప్రస్తుతం శాఖ పరిస్థితిని పరిశీలించి ఆయా బ్యాంకులు, సంస్థలు రుణాలు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నాయన్న విషయాన్ని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. ఈ నేపథ్యంలో సోమవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న మంత్రివర్గ సమావేశంలో బకాయిల అంశంపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఏయే సంస్థలు ఎంత మేర బకాయిలు ఉన్నాయి, చెల్లింపులకు ఉన్న అవకాశాలేంటన్న దానిపై చర్చించి, వాయిదాల పద్ధతిలో విద్యుత్ శాఖకు చెల్లించేలా నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. దీంతోపాటు పలు కీలక అంశాలపై క్యాబినెట్ భేటీలో చర్చించనున్నారు. రాష్ట్రంలో హైదరాబాద్ మినహా మిగిలిన తొమ్మిది ఉమ్మడి జిల్లాల పరిధిలో జిల్లాకు రెండు చొప్పున సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. అంతర్జాతీయంగా నెలకొంటున్న యుద్ధ వాతావరణం, రోజురోజుకూ పెరుగుతున్న గ్యాస్ ధరల నేపథ్యంలో సర్కారు ఈ దిశగా ఆలోచిస్తోంది. ప్రతి జిల్లాలోని ఒక నియోజకవర్గంలో ఒక గ్రామాన్ని పైలట్‌గా ఎంపిక చేసి, పూర్తి సోలార్ పవర్‌ను సరఫరా చేయాలని భావిస్తోంది. అంతేకాకుండా ఆ గ్రామాల్లో గ్యాస్ స్టవ్‌లు వాడకుండా పూర్తి సోలార్ స్టవ్‌లను అందించేందుకు ఉన్న అవకాశాలనూ పరిశీలిస్తోంది.

ఈ విషయంపైనా మంత్రివర్గంలో చర్చించి ఒక నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిసింది. ఇక రాష్ట్ర ఖజానాకు వనరుల సమీకరణపై దృష్టి సారించిన ప్రభుత్వం.. అందుకు ఉన్న అవకాశాలను గుర్తిస్తోంది. ఇప్పటికే పలు సంస్థల పరిధిలోని ఆస్తులను వేలం వేస్తూ ఆదాయం రాబడుతోంది. తాజాగా వనరుల సమీకరణ కోసం ఏర్పాటైన క్యాబినెట్ సబ్ కమిటీ.. ఇటీవల వం-సగా వివిధ ప్రభుత్వ శాఖలతో భేటీ అవుతోంది. ఆ భేటీల్లో వనరుల సమీకరణకు ఉన్న మార్గాలను గుర్తించి ఒక నివేదికను రూపొందించినట్టు తెలిసింది. ఆ నివేదిక ను క్యాబినెట్ ముందుంచి దానిపై చర్చించనున్నారు. అనంతరం వనరుల సమీకరణకు తీసుకోవాల్సిన చర్యలపై నిర్ణయం తీసుకోనున్నారు. ఆర్టీసీ కార్మికులతో చర్చల సందర్భంగా ఆ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలనే డిమాండ్ పట్ల ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసింది. ఆ కారణంగానే కార్మికులు సమ్మెను విరమించినట్టు ప్రకటించారు. ఈ క్రమంలోనే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంపై క్యాబినెట్‌లో చర్చించనున్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 5న ఆందోళన చేపడతామని ఉద్యోగ సంఘాల జేఏసీ ఇచ్చిన ప్రకటన నేపథ్యంలో ప్రభుత్వం వారితోనూ సమావేశమై చర్చలు జరిపింది. వారి సమస్యల్లో కీలకమైన ఆర్థిక అంశాలను పరిష్కరిస్తామని చెప్పింది. ఇందులో భాగంగా రానున్న వంద రోజుల్లో రూ.6వేల కోట్లను చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ఈ దృష్ట్యా అందుకు ఉన్న అవకాశాలపైనా చర్చించి, చెల్లింపులపై ప్రకటన చేయనున్నట్లు సమాచారం. పీఆర్సీ, డీఏల వ్యవహారంపైనా నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలిసింది. తుమ్మిడిహెట్టి వద్ద 150 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించి, ఎల్లంపల్లికి నీటిని తరలించే మార్గాలపై క్యాబినెట్‌లో లోతుగా చర్చించనున్నారు. దీంతోపాటు కొత్త రేషన్‌కార్డులు, ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుపైనా చర్చించనున్నారు. ఉద్యమకారుల సంక్షేమ సంఘం విధివిధానాల ఖరారుపై చర్చించనున్నారు.

**బస్ టెర్మినల్, మెట్రో రెండో ఫేజ్‌పై చర్చ**

హైస్పీడ్ రైల్ కారిడార్ కోసం శంషాబాద్‌లోని బహదూర్‌గూడ సమీపంలో ఇప్పటికే 500 ఎకరాల స్థలం అందుబాటులో ఉండగా, మరో 150 ఎకరాలను సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై క్యాబినెట్‌లో చర్చించనున్నారు. అక్కడే హైస్పీడ్ రైలు, మెట్రో, బస్సులతోపాటు విమానాశ్రయానికి వెళ్లేందుకు వీలుగా ఇంటర్‌స్టేట్ బస్ టెర్మినల్ పేరుతో భారీ నిర్మాణాన్ని చేపట్టే అంశంపైనా చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. కాగా, మెట్రో రెండో ఫేజ్‌ను ఏ పద్ధతిలో నిర్మించాలి, పీపీపీ మోడల్‌లో ముందుకు వెళ్లాలా, లేక కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో వెళ్లాలా అనేదానిపై చర్చించనున్నారు. ఇప్పటికే కేంద్రానికి ప్రతిపాదనలు పంపగా,



మరోసారి డీపీఆర్‌ను పంపించి.. నిధులు, సంబంధిత అంశాలకు సహకరించాలని కోరే విషయంపై కీలకంగా చర్చించనున్నట్టు తెలిసింది. ఇక ఐఐటీ-బాసర (ఆర్‌జీయూకేటీ)కు యూనివర్సిటీ హోదా కల్పించే అంశంపైనా క్యాబినెట్ భేటీలో చర్చించనున్నారు. హైబ్రిడ్ యాన్యునిటీ మోడ్ (హ్యామ్) విధానంలో అభివృద్ధి చేయదలచిన ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖలోని రోడ్ల టెండర్లలో ఎక్సెస్ రేట్ల వ్యవహారం తెరపైకి వచ్చినందున.. దీనిపైనా చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది.

**కార్పొరేషన్ల చైర్మన్ల జాబితా సిద్ధం!**

రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్పొరేషన్లకు కొత్త చైర్మన్‌లను నియమించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం ఉన్న చైర్మన్‌ల పదవీకాలం పూర్తికానున్న నేపథ్యంలో కొత్త వారిని నియమించనున్నారు. ఇందుకు సంబంధించిన జాబితా కూడా సిద్ధమైనట్లు, దీనిపై క్యాబినెట్‌లో చర్చించనున్నట్టు తెలిసింది. ప్రస్తుతం ఉన్నవారిలో ఐదారుగురు మినహా మిగిలిన వారందరినీ కొత్త వారిని నియమించనున్నట్లు సమాచారం. ఒకటి, రెండు రోజుల్లోనే ఈ ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందని అధికార వర్గాల ద్వారా తెలిసింది.


**ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలుపై చర్చ**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో చేసుకున్న విద్యుత్ ఒప్పందంపై రేవంత్ సర్కారు దృష్టి సారించింది. 2015లో చేసుకున్న ఈ ఒప్పందంలో విద్యుత్ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఒక్కో యూనిట్‌కు చెల్లించే ధరల విషయంలో తీవ్రమైన మార్పులు జరిగాయని అప్పట్లో తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. ఒకరకంగా ఈ విషయం అప్పట్లో రాజకీయంగా దుమారం రేపింది. 2023లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. దీనిపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని విద్యుత్ శాఖ ముఖ్య అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఛత్తీస్‌గఢ్ నుంచి మనం ఎంత ధరకు విద్యుత్ కొన్నాం? అప్పట్లో మార్కెట్‌లో ఇతర రాష్ట్రాల విద్యుత్ ధర ఎంత ఉంది? మనకు ఎంత నష్టం వాటిల్లింది? అనే వివరాలు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. ప్రస్తుతం ఆ నివేదిక ప్రభుత్వానికి చేరిందని, అప్పటి ఒప్పందంపై చర్యలకు ఉపక్రమించే ఆలోచనలో సర్కారు ఉందని సమాచారం. అంతేకాకుండా.. గత ప్రభుత్వం హయాంలో జరిగిన అన్ని విద్యుత్ ఒప్పందాలపై విచారణ జరిపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇదివరకే నరసింహారెడ్డి కమిషన్‌ను నియమించింది. అయితే కమిషన్ విచారణ జరిపిన తీరుపై మాజీ సీఎం కేసీఆర్ అభ్యంతరం తెలుపుతూ హైకోర్టును ఆశ్రయించడంతో.. కమిషన్ నుంచి నరసింహారెడ్డి వైదొలిగారు. అనంతరం మదన్ బి. లోకూర్‌ను కమిషన్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ కమిషన్ తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిసింది. అయితే ప్రభుత్వం ఇప్పటివరకు ఈ నివేదికను బయటపెట్టలేదు. కాగా, ఛత్తీస్‌గఢ్ విద్యుత్ ఒప్పందంపై సోమవారం మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిసింది. ఛత్తీస్‌గఢ్ నుంచి 1000 మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు 2015లో ఒప్పందం జరగగా, ఒక్కో యూనిట్‌కు మొదట్లో ఒక ధరను నిర్ణయించి, ఆ తరువాత కొంత పెంచారు. దాంతో ఆ వ్యవహారంలో దాదాపు రూ.6 వేల కోట్లకు పైగా నష్టం వస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అదే సమయంలో ధరను పెంచిన విషయంలో కమీషన్ల కమామిషు కూడా ఉందనే ఆరోపణలు వచ్చాయి.

# 9 మంది సజీవ దహనం!

## ఢిల్లీలో ఏసీ అవుట్‌డోర్ యూనిట్ పేలి నివాస భవనంలో మంటలు

న్యూఢిల్లీ, మే 3 : దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆదివారం తెల్లవారుజామున ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. ఓ నివాస భవనంలో రేగిన మంటల్లో చిక్కుకొని.. ఏడాదిన్నర చిన్నారి సహా తొమ్మిది మంది సజీవ దహనం అయ్యారు. మరో 20 మందిని అగ్నిమాపక సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రక్షించాయి. వీరిలో పలువురు స్వల్ప గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. న్యూఢిల్లీలోని వివేక్ విహార్ ప్రాంతంలో ఉన్న ఓ నాలుగంతస్తుల నివాస భవనంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. భవనం రెండో అంతస్తులోని ఏసీ అవుట్ డోర్ యూనిట్‌లో జరిగిన పేలుడే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా తేల్చారు. ఈ పేలుడు వల్ల షార్ట్ సర్క్యూట్ జరగ్గా.. భవనంలోని కొన్ని ఇళ్ల ప్రధాన ద్వారాలకు అమర్చి ఉన్న స్మార్ట్‌లాక్‌లు జామ్ అయ్యాయి. దీంతో తలుపులు తెరుచుకోక ఇళ్లల్లో చిక్కుకొని పలువురు అగ్నికి ఆహుతి అయ్యారు. ఈ భయానక ఘటనకు సంబంధించి స్థానికులు, అధికారులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వివేక్ విహార్ ప్రాంతంలోని ఓ నాలుగంతస్తుల భవనంలో ఒక్కో అంతస్తులో రెండేసి ఇళ్లు ఉండగా.. ఎనిమిది కుటుంబాలు నివాసముంటున్నాయి. భవనం అంతటికి ఒక లిఫ్ట్, ఒకేఒక్క మెట్ల మార్గంఉంది. అయితే, ఆదివారం తెల్లవారుజామున 3:40 గంటల సమయంలో రెండో అంతస్తులోని ఓ ఏసీ అవుట్ డోర్ యూనిట్ నుంచి మంటలు రావడాన్ని ఓ డెలివరీ బాయ్ గుర్తించాడు. ఆ యూనిట్‌లో తొలుత పేలుడు సంభవించి షార్ట్ సర్క్యూట్ జరిగి భవనమంతా మంటలు వ్యాపించాయి. భవనంలోని ఇళ్లలో చెక్కతో చేసిన అలంకరణ సామగ్రి వల్ల మంటలు మరింత చెలరేగాయి. భవనమంతా పొగ కమ్మేయగా.. అగ్నికీలలు ఎగసిపడ్డాయి. లోపల ఇరుక్కున్న వారు సాయం కోసం ఆర్తనాదాలు పెట్టినా ఫలితం లేకపోయింది. అగ్నిప్రమాదంపై ఉదయం నాలుగు గంటల సమయంలో సమాచా రం అందుకున్న



అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. 10 అగ్నిమాపక యంత్రాల సాయంతో ఐదు గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. భవనంలోని ఇంటి బాల్కనీలకు ఏర్పాటు చేసుకున్న ఇనుప గ్రిల్స్, పక్షులు ఇళ్లలోకి రాకుండా ఏర్పాటు చేసుకున్న వలలు సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలిగించాయి. మంటలు అదుపులోకి వచ్చిన తర్వాత మొదటి అంతస్తులో ఒకటి, రెండో అంతస్తులో ఐదు, మెట్ల మార్గంలో మూడు మృతదేహాలను సహాయక బృందాలు గుర్తించాయి. షార్ట్ సర్క్యూట్ వల్ల రెండో అంతస్తులోని ఓ ఇంటికి ఉన్న స్మార్ట్ లాక్ జామ్ అయ్యింది. దీంతో ఆ ఇంట్లోని అరవింద్ జైన్(60), ఆయన భార్య అనిత జైన్ (58), వారి కుమారుడు నిషాంత్ జైన్(35) నిషాంత్ భార్య ఆంచల్ జైన్(33), అరవింద్ జైన్ మనమడు ఆకాశ్ జైన్ (ఏడాదిన్నర) అనే చిన్నారి లోపలి ఇరుక్కుపోయి మంటల్లో కాలిపోయారు. అలాగే, మొదటి అంతస్తులో శిఖా జైన్(45) అనే మహిళ మరణించగా ఆమె భర్త నవీన్ జైన్ (48) గాయాలతో బయటపడ్డారు. స్మార్ట్ లాక్ జామ్ అవ్వడం వల్లే వీరు కూడా ఇంట్లో నుంచి బయటకు రాలేకపోయినట్టు చెబుతున్నారు. ఇక, మూడో అంతస్తులోని మెట్ల మార్గంలో నితిన్ జైన్(50), షైలీ జైన్(48), కుమారుడు సామ్యక్ జైన్(25) సజీవ దహనమయ్యారు. మేడ మీదకు వెళ్లే గేటుకు తాళం వేసి ఉండగా.. పైకి వెళ్లలేకపోయిన వీరు పొగ వల్ల స్పృహ కోల్పోయారు. ఆపై, మంటల్లో దహనమయ్యారు. కాగా, ఈ ప్రమాదంపై లెఫ్టినెంట్ గవర్నర్ తరన్‌జీత్ సింగ్ సంధూ, సీఎం రేఖా గుప్తా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



# వృద్ధులకు మందుల గండం!

## 60ఏళ్లు పైబడిన వారిలో అధికంగా పాలీఫార్మసీ

హైదరాబాద్, మే 3 (వార్తా వేదిక సూర్య ):

వయస్సు మళ్లిన తర్వాత మనుషులు రోగాల బారిన పడడం సహజం. ఆ రోగాల నుంచి ఉపశమనం పొందేందుకు మందులు వాడడం కూడా సహజమే. అయితే, 'కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్లు'గా ఆరు పదుల వయసు దాటిన వారి పరిస్థితి మారుతోంది. దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న చాలా మంది వృద్ధులు.. రోజుకు ఐదారు రకాల మందులు తీసుకుంటాంటారు. ఇలాంటి వారిలో ఆ మందుల వల్ల కొత్త సమస్యలు తలెత్తి ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయని ఖమ్మం మమత మెడికల్ కాలేజీ పరిశోధక బృందం నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. ఓ వ్యక్తి ఐదు లేదా అంతకంటే మందులు వేసుకోవడాన్ని పాలీఫార్మసీ అంటారు. వృద్ధుల్లో పాలిఫార్మసీ విపరీతంగా పెరుగుతోందని, దీనివల్ల డ్రగ్ రియాక్షన్ ముప్పు పొంచి ఉందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ప్రతీ 100 మందిలో 64 శాతం మందికి డ్రగ్ రియాక్షన్ ముప్పు అధికంగా ఉందని ఆ అధ్యయనం పేర్కొంది. ఖమ్మం మమత మెడికల్ కాలేజీలో 2025 ఫిబ్రవరి నుంచి 2026 జనవరి వరకు ఏడాది పాటు నిర్వహించిన ఈ అధ్యయన వివరాలు ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ మెడికల్ అండ్ ఫార్మాస్యూటికల్ రీసెర్చ్‌లో ఇటీవల ప్రచురితమయ్యాయి.

**ప్రమాదకరమైన మందుల కలయికలు ఇవే..**

సాధారణంగా వైద్యులు రాసే కొన్ని మందుల కాంబినేషన్లు వృద్ధుల్లో తీవ్ర ప్రభావం చూపుతాయని అధ్యయనం హెచ్చరించింది.

ఆస్పిరిన్ ం క్లోపిడోగ్రెల్: గుండె సమస్యల కోసం ఈ రెండింటినీ కలిపి వాడటం వల్ల రోగుల్లో రక్తస్రావం అయ్యే ప్రమాదం ఉంది.

ఇన్సులిన్ ం బీటా-బ్లాకర్స్: షుగర్, బీపీ మందులు కలిపి వాడే వృద్ధుల్లో షుగర్ లెవల్స్ పడిపోయినప్పుడు వచ్చే ముందస్తు హెచ్చరిక లక్షణాలను బీపీ మందులు అణచివేస్తాయి. దీనివల్ల రోగి కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉంది.

ఇన్హిబిటర్లు ంపొటాషియం: బీపీ మందులు, కిడ్నీ సమస్యలకు వాడే మందుల వల్ల రక్తంలో పొటాషియం స్థాయి పెరిగి గుండెపై ప్రభావం పడుతుంది.

**పొంచి ఉన్న డ్రగ్ రియాక్షన్ల ముప్పు**

అధ్యయనంలో భాగంగా 60 ఏళ్లు పైబడిన 100 మంది వృద్ధుల ఆరోగ్య పరిస్థితి, వారు వినియోగిస్తున్న మందులను నిపుణులు పరిశీలించారు. అధ్యయనంలో పాల్గొన్న రోగులకు వైద్యులు సగటున 7.4 రకాల మందులను సిఫారసు చేశారు. ఈ రోగుల్లో ఏకంగా 78 శాతం మంది పాలీఫార్మసీ కేటగిరిలో ఉన్నారు. 24 శాతం మంది 10 అంతకంటే ఎక్కువ రకాల మందులను ప్రతిరోజూ తీసుకుంటున్నారు. ఈ వృద్ధుల్లో అధిక రక్తపోటు, మధుమేహం, కీళ్ల నొప్పులు, హృద్రోగ, కిడ్నీ తదితర సమస్యలతో బాధపడుతున్న వారున్నారు. వీరిలో కొందరు ఎక్కువ జబ్బులతో బాధపడుతుండడం వల్ల వేర్వేరు వైద్యులు సిఫారసు చేసిన మందులను వినియోగిస్తున్నారు. ఒకేసారి అనేక రకాల మందులు తీసుకోవడం వల్ల ఆ మందుల మధ్య రసాయన చర్యలు జరిగి సైడ్ ఎఫెక్ట్స్‌కు అవకాశం ఉందని అధ్యయనం వెల్లడించింది. 64 శాతం మంది రోగులలో కనీసం ఒక డ్రగ్ రియాక్షన్ జరిగే అవకాశం ఉన్నట్లు గుర్తించారు. మొత్తం 148 డ్రగ్ ఇంటరాక్షన్లను పరిశోధకులు గుర్తించగా.. ఇందులో 54.7శాతం మధ్యస్థంగా, 27.శాతం స్వల్పంగా, 17.6శాతం అత్యంత ప్రమాదకరంగా ఉన్నట్లు తేలింది. రోగి వాడే మందుల సంఖ్య పెరిగే కొద్దీ, జబ్బుల సంఖ్య 3 దాటితే రియాక్షన్ల ముప్పు పెరుగుతోందని గుర్తించారు. మందులు రాసే ముందు రోగి పాత ప్రిస్క్రిప్షన్లను వైద్యులు తనిఖీ చేసి, అవసరం లేని మందులను తగ్గించాలని డాక్టర్ సురేష్ బాబు సాయన, డాక్టర్ ఆలస్యం నవీన్, శ్రీహర్ష రాయల బృందం నివేదికలో స్పష్టం చేసింది.

**పాలీ ఫార్మసీతో నష్టాలు**

రెండు వేర్వేరు మందులు కలిసినప్పుడు అవి శరీరంలో రసాయన చర్య జరుపుతాయి. దీనివల్ల ఒక మందు పనితీరు తగ్గవచ్చు. లేదా ఆ రెండు కలిసి విషతుల్యమైన ప్రభావాన్ని చూపవచ్చు. ఎక్కువ మందులు వాడటం వల్ల కళ్లు తిరగడం, అలసట, జీర్ణక్రియ సమస్యలు, కిడ్నీలపై ఒత్తిడి పెరుగుతుంది. వృద్ధుల్లో దీనివల్ల సమతుల్యత దెబ్బతిని కిందపడిపోయే ప్రమాదం ఉంటుంది. కొన్నిసార్లు ఒక మందు వల్ల వచ్చే సైడ్ ఎఫెక్ట్‌ను మరో వ్యాధిగా పొరబడి, దానిని తగ్గించడానికి వైద్యుడు మరో కొత్త మందు రాస్తారు. ఇలా మందుల సంఖ్య పెరిగిపోతూనే ఉంటుంది. ఇది రోగిపై ఆర్థిక భారాన్ని కూడా పెంచుతుంది.

# ఘనంగా ఏఐవైఎఫ్ 67వ ఆవిర్భావ దినోత్సవం

**యువజన హక్కుల కోసం ఏఐవైఎఫ్ నిరంతర పోరాటం గోద శ్రీరాములు....**



**యాదగిరిగుట్ట మే 3 (వార్త వేదిక సూర్య) :** అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ 67వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈరోజు పట్టణంలో అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జండాను ఏఐవైఎఫ్ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు గోదా శ్రీరాములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1959 మే 3న ఆవిర్భవించిన ఏఐవైఎఫ్, నాటి నుండి నేటి వరకు యువజన హక్కులు సాధించడంలో నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు అంకితభావంతో ముందుకు సాగుతున్న సంస్థ ఏఐవైఎఫ్ అని, ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగం పెరుగుతూ ఉండగా విద్యారంగంలో ప్రైవేటీకరణ కరిగిపోయి పేద మధ్యతరగతి యువతకు ఉన్న అవకాశాలు క్షీణిస్తున్నయన్నారు. యువత విద్యా, వైద్యం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని, భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఏఐవైఎఫ్ ఉపాధ్యక్షులు కళ్లెం కృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మహేందర్, 12వ వార్డు కౌన్సిలర్ బబ్బురి శ్రీధర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి శేఖర్, కంబాల వెంకటేష్ నాయకులు అనంతుల నరసింహ, శెట్టి నరసింహ, కంబాల రాజు, సంఘీ అరవింద్,ముదిగొండ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా ఐ ఎన్ టీ యు సి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఐ ఎన్ టి యు సి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వీట్లు, మజ్జిగ పంపిణీ**

**కార్మికుల శ్రేయస్సు, వారి అభ్యున్నతే ప్రధాన లక్ష్యం మేకల రాజేందర్ రెడ్డి**



**దేవరకొండ మే 3, (వార్త వేదిక సూర్య )** కార్మికుల శ్రేయస్సు వారి అభ్యున్నతే తనకు ముఖ్యమని ఐ ఎన్ టి యూ జిల్లా ఉపాధ్యక్షులు మేకల రాజేందర్ రెడ్డి అన్నారు. ఐ ఎన్ టీ యూ సీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్మిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఆదివారం కేక్ కట్ చేశారు స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. కొండమల్లేపల్లి పట్టణంలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రంలో 100 కేజీల పెరుగు అందించి మజ్జిగ పంపిణీ చేశారు. ఆదివారం కావడంతో 2500 మంది ప్రజలు, కార్మికులు మజ్జిగను తాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తుందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నేను ఎల్లవేళలా ముందుంటానన్నారు. ఈ సందర్భంగా కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు మేకల రాజేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఉపసర్పంచ్ కోడిదల పద్మా వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊటుకూరు వేమన్ రెడ్డి, ఐ ఎన్ టి యు సీ జిల్లా లీగల్ అడ్వైజర్ దుగ్గె వెంకన్న, ఎలిమినేటి సాయి, ముచ్చర్ల కర్నాకర్, ఏరుకొండ రాము,కూన భానుచందర్, ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి నారోజు సైదాచారి,బ్రహ్మచారి, కర్ణకంటి జంగాచారి, ఆడేపు శోభన్, యాదగిరి,శ్రీను, వెంకటయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర పెంపును

# వెంటనే వెనక్కితీసుకోవాలి

**మోత్కూరు, మే 03 ( వార్త వేదిక సూర్య ):** చిన్న, మధ్యతరగతి వ్యాపారులపై పెనుభారం మోపే, వాణిజ్య,గ్యాస్ సిలిండర్ ధర పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మోత్కూరులో విలేఖరులతో మాట్లాడుతూ ఈ రెండు నెలల వ్యవధిలోనే 19 కేజీల వాణిజ్య సిలిండర్ ధర రూ 1300 లకు పైగా పెంచిందని పేద, మధ్యతరగతి ప్రజలపై బీజేపీ ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తుందని విమర్శించారు. ఈ పెంపు ప్రభావం కేవలం సిలిండర్ ధరలకే పరిమితం కాదని, ఇది గొలుసుకట్టు మాదిరిగా నిత్యావసరాలపై పడుతుందని అందోళన వ్యక్తం చేశారు. చిరు వ్యాపారుల హోటళ్ళు,,టీ,టిఫిన్ సెంటర్లు,పాస్ట్ పుడ్ దుకాణాలు బ్రేకరీలు ఆహార కేంద్రాలు నడిపే వ్యాపారులకు ఈ పెంపు కోలుకోలేని దెబ్బ అని పేర్కొన్నారు. పెరిగిన ఈ ధరలతో గ్యాస్ ఖర్చు పెరగడంతో ఆహార పదార్థాల ధరలు పెరిగి, చివరికి ఆ నెత్తిన మోపిన భారం టీ త్రాగే సామాన్యుడి నుండి భోజనంచేసే కార్మికుని వరకు ప్రతి ఒక్కరిపై పడుతుందన్నారు. ఇప్పటికే పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలతో నిత్యావసరాలు ఆకాశాన్ని తాకుతుంటే, ఈ గ్యాస్ పెంపు ప్రజలను మరింత పేదరికంలోకి నెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజల కష్టాలను గాలికి వదిలేసి కేవలం కార్పొరేట్ కంపెనీల లాభలకోసం పనిచేస్తుందని విమర్శించారు.. ప్రజల కడుపు కొట్టి కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టే ఏ ప్రభుత్వమైన ఎప్పటికైనా పతనం ఖాయమని హెచ్చరించారు. పెంచిన గ్యాస్ ధరను వెంటనే వెనక్కితీసుకొని సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య పాల్గొన్నారు.




## మున్సిపల్ పట్టణాలలో

# పేదలకు ఉపాధి హామీ పనులు కల్పించాలి

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**

**మోత్కూరు, మే 03.(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ పట్టణాలల్లో పేదలందరికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసి పని కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు బొల్లు యాదగిరి, కొండమడుగు నర్సింహ్మా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం మోత్కూరు పట్టణంలోని సుందరయ్య కాలనీలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 3వ, పట్టణ మహాసభ జరిగింది. ఈ కార్యక్రమానికి యాదగిరి, నర్సింహ్మా ముఖ్యఅతిదులుగా పాల్గొని మాట్లాడుతూ నాటి బారాస ప్రభుత్వం చిన్న మండల కేంద్రాలను కూడా మున్సిపల్ పట్టణాలుగా చేయడం వల్ల నిరుపేదలు ఉపాధి హామీ పనులు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.మోత్కూరు మండలం కూడా మున్సిపల్ కేంద్రంగా మారడంతో ఇక్కడ పని దొరకక కుటుంబ పోషణ కోసం పొట్ట చేత పట్టుకొని వివిధ ప్రాంతాలకు వలసలు పోతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేరళ రాష్ట్రం మాదిరిగా మున్సిపల్ పట్టణాలల్లో కూడా ఉపాధి హామీ పనులను ప్రారంభించి అందరికీ ఉపాధి కల్పించాలని కోరారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు కావోస్తున్న నేటికీ అనేకమందికి ఉండడానికి ఇండ్లు లేక జీవించడానికి ఉపాధి లేక పని దొరకడం లేదన్నారు.ప్రధాని మోడీ పాలనలో ఉన్నోడు మరింత ధనవంతుడిగా పేదోడు మరింత కఠిన పేదోనిగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి వ్యక్తికి ఉండడానికి ఇల్లు, పనిచేసుకొని బతకడానికి పని ఇవ్వాలని,,పేద విద్యార్థులందరికీ ఉచితంగా ప్రభుత్వ విద్య, వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈనెల 18, 19 తేదీలలో రామన్నపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ,మహాసభలలో వ్యవసాయ కార్మికుల స్థితి గతుల గురించి చర్చించి భూమి, కూలీ, ఉపాధి రక్షణ లాంటి ఉద్యమాల రూపొందిస్తామన్నారు.ఈ జిల్లా మహాసభలను వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పట్టణ నూతన అధ్యక్షులుగా మెతుకు అంజయ్య, కార్యదర్శిగా రాచకొండ రాములమ్మ, ఉపాధ్యక్షులుగా లెంకల యాదయ్య సహాయ కార్యదర్శులుగా సాదుల రేణుక, రావుల శోభ,సభ్యులుగా గుండు లక్ష్మి,మాంద్ర చంద్రయ్య, రావుల శోభ తోపాటు ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జటంగి మమత, సత్తమ్మ, స్వరూప, సంధ్య తదితరులు




# స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి..

**- లగడపాటి రాజగోపాల్..**

**ప్రముఖ సినీనటి సన..**

**- నిరుద్యోగ యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి**

**మొయినాబాద్ మున్సిపాలిటీ 03 మే (వార్తా వేదిక సూర్య ) :** స్వయం ఉపాధితో యువత ఆర్థికంగా అభివృద్ధి చెందాలని. ఆరోగ్యంతో పాటు అన్ని రంగాలలో నిరుద్యోగ యువత ముందుకెళ్లాలని లగడపాటి రాజగోపాల్. ప్రముఖ సినీనటి సన లు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం మండల పరిధిలోని కనకమామిడి రెవెన్యూ పరిధిలో గల లగడపాటి రాజగోపాల్ రెడ్డి సతీమణి జానకి నిర్మించిన తమర కన్వెన్షన్ హాలును ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా లగడపాటి రాజగోపాల్ సతీమణి జానకి నిర్వహించారు కన్వెన్షన్ ను ప్రస్తుతం నిర్వహిస్తున్న వరప్రసాద్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లగడపాటి రాజగోపాల్ జానకి తో పాటు సినీ యాక్టర్ సనా గజల్ శ్రీనివాస్ పాల్గొని ప్రారంభించారు అనంతరం ఏర్పాటు చేసిన సన్మాన సభలో వారు మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేవని నిరుత్సాహపడకుండా సాయం ఉపాధి వైపు తమకు నచ్చిన ఉపాధిని లక్ష్యంగా ఎంచుకొని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు స్వయంఉపాధి కుటుంబ ఆర్థిక ఉపయోగ ఎంతో మెరుగుపడుతుందని తెలిపారు దేశంలోనూ రాష్ట్రంలోనూ గ్రామీణ ప్రాంతాలలోనూ నిరుద్యోగ యువత ఉద్యోగాల రాలేవని నిరుద్యోపడవద్దని సూచించారు తమకు నచ్చిన ఉపాధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వ రుణాలతో స్వయం రుణాలతో ఏర్పాటు చేసుకోవాల ని అన్నారు వీటివల్ల తమ కుటుంబాలకు స్వయం ఉపాధి హార్దిక అభివృద్ధి చెందుతుందని సూచించారు తామర కన్వెన్షన్ ఆల్ పలు బిందు విలాసాలకు పార్టీలు చేసుకునే విధంగా అదేవిధంగా సూచించారు నాణ్యతతో నిర్మించిన సమర కన్వెన్షన్ హోల్ ప్రజలకు సౌకర్యార్థంగా ఉందని జాతీయ రహదారి హైదరాబాద్ బెంగళూరు రోడ్డు సమీపంలో ఉండడం ఆదర్శమని తెలిపారు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రజల వినియోగానికి ఈ కన్వెన్షన్ ఏర్పాటు చేయడం ఎంతో బాగుందని వారు సూచించారు ఈ కార్యక్రమంలో కనకమామిడి సర్పంచ్ శ్రీదివ్య మురళీధర్ రెడ్డి వరప్రసాద్ సన్న గజల్ శ్రీనివాస్ నవీన్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.





యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 337
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
సోమవారం,
మే 4, 2026

# రేపు కో ఆప్షన్ సభ్యుల ఎంపిక

**మోత్కూరు, మే 03 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు పురపాలక సంఘ పరిధిలో 4 కో ఆప్షన్ సభ్యుల పదవుల ఎంపిక సంబంధించి ఈ నెల 5న ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ సతీష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక ప్రతిజ్ఞానం,అనుభవం కలిగిన కేటగిరి క్రింద ఇద్దరిని, మైనార్టీ వర్గానికి సంబంధించిన కేటగిరి క్రింద ఇద్దరిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

# రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్ ప్రారంభించిన జిల్లా చైర్మెన్ లక్ష్మీ నర్సింహ్మారెడ్డి




**మోత్కూరు, మే 03 ( వార్త వేదిక సూర్య);** ఈ నెల 2 నుంచి 31 వరకు జిల్లాలో రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు కోసం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మెన్ డాక్టర్ గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి తెలిపారు. ఆదివారం మోత్కూరులో ఆ సంఘం సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాలల్లో రెడ్ క్రాస్ సొసైటీ కమిటీలను ఏర్పాటు చేయడంలో భాగంగా సభ్యత్వ నమోదును విస్తృతం చేయాలన్న రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ,ఐ ఆర్ సి ఎస్ రాష్ట్ర చైర్మన్ దాన కిషోర్ నిర్ణయంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సమాజ సేవ చేయాలని భావించేవారు,ఇతరులకు సహాయ పడాలన్న ఆలోచన ఉన్నవారు రెడ్ క్రాస్ లో సభ్యులుగా చేరి స్వచ్ఛంద కార్యక్రమాలలో భాగస్వామ్యులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకోసం జిల్లా కేంద్రంలోని రాయగిరి రోడ్డుకు పాత వివేరా హోటల్ పక్కన ఉన్న తమ రెడ్ క్రాస్ భవనంలో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సభ్యత్వం తీసుకోవచ్చునని తెలిపారు.. అదేవిధంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేకంగా సభ్యత్వ నమోదు చేసేందుకు త్వరలోనే ఒక విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సభ్యత్వం తీసుకునేందుకు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు,ఆధార్ కార్డుతో ,రూ 1,160 తో,దరఖాస్తు ఫామ్ పూర్తి చేసి కార్యాలయంలో ఇవ్వాలని, పరిశీలించిన అనంతరం శాశ్వత సభ్యత్వాన్ని ఇవ్వటం జరుగుతుందన్నారు. ఇప్పటికే సభ్యత్వం పొందిన సభ్యులలో తమ వివరాలు చేర్పులు, మార్పులు చేసుకునేందుకు కూడా అవకాశం ఉందన్నారు.మరిన్ని వివరాల కోసం చరవాణి నం. 8985960689, 9959997750 సంప్రదించాలని లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్లు పన్నాల శ్రీనివాసరెడ్డి, కే ప్రభాకర్ రెడ్డి, ఎండి ఖలీల్, యూత్ వింగ్ జిల్లా అధ్యక్షుడు బీసు మత్స్య గిరి, మోత్కూరు మండలం ఉపాధ్యక్షుడు ముప్ప వెంకట్ రెడ్డి,, ముప్ప తిరుమలరెడ్డి బద్దం నాగార్జున రెడ్డి,అవిరేని శోభన్ బాబు,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు..

# పది ఫలితాల్లో ప్రతిభను కనబర్చిన విద్యార్థులను సన్మానించిన కర్నాటి రాము



**గట్టుప్పల.మే3.వార్త వేధిక సూర్య:** గట్టుప్పల మండలం లోని పది పరీక్షల ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎల్ఐసి చెర్మెన్ క్లబ్ మెంబర్ కర్నాటి రాము విద్యార్థులను ఆదివారం సన్మానించారు.కర్నాటి రాము విద్యార్థుల తో మాట్లాడుతూ మీరు పొందిన విజయం తొలి విజయమని రాబోయే ఉన్నత చదువులలో మంచి ప్రతిభను కనబర్చలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్మకన్నే ఉప సర్పంచ్ గంగనవోని మహేష్, తదితరులు పాల్గొన్నారు

# ఆ రహదారి.. నిత్యం గండం



**ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణాలు నరకప్రాయంగా మారిన వైనం. రాజన్న గూడెంబిబిమోత్కూరు రోడ్డుపై"వార్తా వేదిక సూర్య "ప్రత్యేక కథనం**

**మోత్కూరు, మే 03 (వార్తా వేదిక సూర్య.):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పనకబండ చౌరస్తా నుండి రాజన్న గూడెం వరకు 3 .కి.మీ రోడ్డు మరమ్మతుల కోసం గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 5.80 లక్షల రూపాయలు మంజూరు చేసింది. 3 కి.మీ దూరంలో ఉన్న ఈ రహదారి కాంట్రాక్టర్ నిర్లక్ష్యమో...ప్రజా ప్రతినిధుల వైఫల్యమో...కానీ ఈ రోడ్డు ముందుకు సాగడం లేదు. తద్వారా గతంలో కంటే ఈ రోడ్డు గుంతలు గుంతల మాయంగా మారింది. ఈ రోడ్డు ప్రయాణించాలంటే దుమ్ము, ధూళితో వాహనాధారులు సతమతమవుతున్నారు. పెద్ద వాహనాలు వెళ్లినప్పుడైతే మరింత అగోమ్యాకరంగా కరంగా ఉంటుంది. సుమారు మూడేళ్లు గడుస్తున్న ఈ పనులు పూర్తికాక పోవడంతోఇక్కడి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే మరో ట్విస్ట్ ఏమిటంటే అక్కడక్కడ కంకర తేలి ఉండటంతో గతంలో ప్రమాదాలు గురై ఒకరు మృతి చెందటంతో పాటు పలువురికి తీవ్ర గాయాలయ్యాయి కూడా... మోత్కూరుబిబి భువనగిరి ప్రధాన రహదారి కావడంతో ప్రతినిత్యం వందలాది ఆర్టీసీ బస్సులు, లారీలు, డీసీఎం,కార్లు, ద్విచక్ర వాహనాలు వెళు ంటాయి. ఈ రోడ్డు పనులు చేపట్టాలని గతంలో.బారాస, భాజపా పార్టీలో ధర్నాలు చేసినప్పటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. మరో నెలరోజుల దాటితే ఎండాకాలం ముగిసి వర్షాకాలం రానున్నది. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు ఈ రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## దుమ్ము ధూళితో వాహనదారులకు ఇబ్బందులు

**తీపిరెడ్డి సోమిరెడ్డి లోక్ సత్తా ఉద్యమ సంస్థ.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,రాజన్న గూడెం**



మోత్కూరు రోడ్డు గుండా వాహనాదారులు వెళ్లాలంటే దుమ్ము ధూళితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఈ రోడ్డుపై ప్రతినిత్యం ఆర్టీసీ బస్సులు లారీలు డీసీఎం వివిధ వాహనాలు వెళు ంటాయి.... ఈ రోడ్డు గుండా వెళ్లాలంటే ఒకపక్క గుంతలు మరోపక్క మట్టి రోడ్డు ఉండటంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.. మరో నెలరోజుల దాటితే ఎండాకాలం పోయి వర్షాకాలం రానున్నది... ఇప్పటికైనా ఈ రోడ్డు మరమ్మతులు నోచుకో వడానికి అధికారులు , ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించాలి.

## రోడ్డు పనులను వెంటనే చేపట్టాలి

**గుజ్జ సోమ నర్సయ్య భాజపా జిల్లా కోశాధికారి**



మోత్కూరు భువనగిరి ప్రధాన రహదారి అయినా రాజన్నగూడెం బిమోత్కూరు రోడ్డు 4ఏళ్ల నుంచి గుంతలు,గుంతలుగా ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు మరమ్మతులు చేపట్టాలని బాజపా నుంచి అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం దారుణం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రోడ్డు పనులు వెంటనే చేపట్టాలి.

## ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోవడం లేదు

**పొన్నేబోయిన రమేష్ బారాస మండల అధ్యక్షులు**



మోత్కూరు మున్సిపల్ పరిధిలోని పనకబండ చౌరస్తా నుండి రాజన్నగూడెం గ్రామానికి 3 కిలోమీటర్లు దూరం ఉన్నా...ఈ రోడ్డు మరమ్మత్తులకు గత బారాస ప్రభుత్వ హాయంలో మాజీ ఎమ్మెల్యే గాదారి కిషోర్ కుమార్ 5.80 (5కోట్ల 80 లక్షలు) నిధులు కేటాయించినప్పటికీ నేటికీ ఈ రోడ్డు ముందుకు సాగడం లేదు.. ఈ గుంతల మాయ రోడ్డు నుంచి ప్రయాణించాలంటే క్షణం క్షణం భయం భయంగా ఉంటుంది. గతంలో ఈ రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మరణించగా మరి కొంతమంది గాయాలపాలయ్యారు. ఇంత జరుగుతున్న 3 ఏళ్ల నుంచి ఈ రోడ్డును అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం ఏంమాత్రం సమంజసం కాదు. ఇప్పటికైనా ఈ రోడ్డుపై అధికారులు దృష్టి సారించాలి.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం





**మోత్కూరు, మే 03 ( వార్త వేదిక సూర్య):** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.ఆదివారం మోత్కూరు పట్టణంలోని అంగడి బజార్ కు చెందిన ఆది బేబీ, నర్సింహ్మ దంపతుల ఇందిరమ్మ గృహప్రవేశాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బేబీ నర్సింహ్మ దంపతులకు నూతన పట్టు వస్త్రాలను ఎమ్మెల్యే అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత బారాస ప్రభుత్వ హాయంలో పేదలకు ఇల్లు నోచుకోలేని, ప్రజా పాలన ప్రభుత్వంలో వచ్చి ఏడాదిలోనే రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలకు 3500 చొప్పున ఇల్లు మంజూరైయ్యాయని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా, కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ బొల్లేపల్లి వెంకటయ్య, పట్టణ కాంగ్రెస్ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అవిశెట్టి నాగరాజు, మేడబోయిన నరేష్, అవిశెట్టి రాజాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వస్తువులు అందించి ప్రజల మన్ననలు పొందాలి

**బారాస జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి**



**మోత్కూరు, మే 03 (వార్తా వేదిక సూర్య):** నాణ్యమైన వస్తువులను అందించి వారి మన్ననలు పొందాలని బారాస జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ మాజీ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో సాయి తిరుమల ప్రిన్స్, జనరల్ స్టోర్స్ ను రామకృష్ణారెడ్డి డాక్టర్ జ్యోతి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దత్తప్ప గూడెం గ్రామంతో పాటు పరిసరాల ప్రాంతాల ప్రజలకు అనంతరం అందుబాటులో ఉండి నాణ్యమైన మందులు అందించి యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుమల ప్రిన్స్ మెడికల్, జనరల్ స్టోర్ యజమాని పట్టేటి స్వామి, ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, మాజీ సర్పంచ్ ఏలుగు శోభ సోమయ్య, అది ఎంపిటిసి ఏలుగు పార్వతమ్మ యాదయ్య ఉపసర్పంచ్ ఇటికాల ఎల్లమ్మ భారాస జిల్లా నాయకులు బోనగిరి సతీష్, దత్తప్పగూడెం ఎంప్లాయిస్ క్లబ్ కార్యదర్శి పల్లపు బిక్షం, బారాస గ్రామ శాఖ అధ్యక్షులు బండి వెంకటేష్, స్థానిక నాయకులు అదే కుమార్ రెడ్డి, అవిలయ్య, బొడ్డు మహేష్ గనగాని యాదగిరి, ఎలుగు మత్స్య గిరి, పరశు రాములు, అశ్రప్ జానీ తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and [redacted]ned by POLOJU SRINIVASA CHARY, and Printed at [redacted]RYA DIGITAL PRINTERS, H.No. 1-32, Markondeya Na[redacted]r, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**